నేటి కందం- నేటికి అందం

స్వయముగ దర్శన మొసగుచు
లయమన్నది లేక జగములను రక్షించే
ప్రియ దేవుండగు సూర్యుడు
జయముల నందించును రథసప్తమి వేళన్ !!

(నేటి నిజం పాఠకులకు, రచయితలకు సిబ్బందికి పవిత్ర రథసప్తమి శుభాకాంక్షలు..)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com   ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433   E-mail:netinijam93@gmail.com

చురక

ఆన్ లైన్ బెట్టింగులో
ఆర్థికంగా అంతా ఖాళీ
ఆశించిన కళ్లనిండా
ఆవరించే దుమ్ము ధూళి.
అప్పులన్నీ చుట్టుముట్టి
ఆత్మహత్యలెన్నో జరిగే
సర్కారు నియంత్రించ
చేష్టలుడిగి నిద్ర ఒరిగే



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ ఆదివారం 25-1-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:139 పేజీలు:6 వెల: రూ.1/-


# నాంపల్లి ఫర్నిచర్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం



హైదరాబాద్, జనవరి 24 హైదరా బాద్‌లోని అత్యంత రద్దీ ప్రాంతమైన నాం పల్లిలో శని వారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఒక ప్రముఖ ఫర్నిచర్ షోరూమ్‌లో వ్యాపించిన మంట లు స్థానికంగా కలకలం సృష్టిం చాయి. ఈ ప్రమా దం కారణంగా నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా స్తంభిం చిపోయింది. ప్రస్తుత పరిస్థితు లను దృష్టిలో ఉంచుకుని నుమా యిష్ సందర్శకులకు పోలీసులు, ఎగ్జిబిషన్ సొసైటీ కీలక సూచనలు చేశాయి. ఈ మేరకు హైదరా బాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జ నర్ ఓ ప్రకటన విడుదల చేశారు.

**అగ్నిప్రమాదం వివరాలిలా..**

నాంపల్లి ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఒక ఫర్నిచర్ దుకాణంలో ఒక్కసారిగా మంట లు చెలరేగాయి. ఫర్నిచర్ తయా రీలో ఉపయో గించే కలప, ఫో మ్, పాలిష్ కెమికల్స్ కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. మంటల ధాటికి భారీగా పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. భద్రతా కారణాల దృష్ట్యా ఆ పరిసర ప్రాంతాల్లోని దుకాణాలను అధికారులు మూసివేశారు.

**అధికారుల చర్యలు..**

నాంపల్లి ప్రాంతం సాధార ణంగానే రద్దీగా ఉంటుంది. అందులోనూ శనివారం కావడం తో వాహనాల తాకిడి అధికంగా ఉంది. అగ్ని ప్రమాదం కారణం గా నాంపల్లి స్టేషన్ రోడ్డు, మొజా ంజాహి మార్కెట్, అబిడ్స్ వైపు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ జామ్ నెల కొ ంది. వాహనదారులను ప్రత్యా మ్నాయ మార్గాల్లో మళ్లించారు. అగ్నిమాపక వాహనాలు, అంబు లెన్స్‌ల కోసం ప్రత్యేక మార్గాన్ని కేటాయించారు.

**నుమాయిష్ సందర్శకులకు సూచనలు..**

ప్రస్తుతం.. హైదరాబాద్‌లో నుమాయిష్(ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్) జరుగు తోంది. శనివారం సెలవు దినం కావడంతో వేలాది మంది ప్రజలు ఎగ్జిబిషన్‌కు వచ్చే అవకాశముంది. అయితే నాంప ల్లిలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పోలీసులు కీలక ప్రకటన చేశారు.

**ప్రజల భద్రత కోసం..**

నాంపల్లిలో ట్రాఫిక్ స్తంభిం చిపోవడంతో, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని శనివారం నుమాయిష్ పర్యటనను వాయి దా వేసుకోవాలని అధికారులు కోరారు. వీలైనంత వరకు ఈరోజు ఎగ్జిబిషన్‌కు రాకపోవ డమే మంచిదని సూచించారు. నాంపల్లి అగ్ని ప్రమాదం వల్ల ఏర్పడిన అసౌకర్యాన్ని ప్రజలు గమనించాలని, అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు లకు సహకరించాలని కోరారు. మీ భద్రత మీ చేతుల్లోనే ఉ ందని, అనవసరంగా రద్దీ ప్రాం తాలకు వెళ్లి ఇబ్బందులు పడవ ద్దని సూచించా రు. హైదరాబాద్ సిటీ పోలీసులు ఘటనా స్థలంలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రజల భద్రతే తమ ప్రాధాన్య మని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదన పు బలగాలను మోహరించినట్లు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు స్పష్టం చేశారు.

## నాంపల్లి నుమాయిష్‌ను సందర్శకులు వాయిదా వేసుకోవాలి : వీసీ సజ్జనర్

హైదరాబాద్ : నాంపల్లిలోని ఫర్నిచర్ షాపులో జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా నుమా యిష్ ను ఒకరోజు నాంపల్లి నుమాయిష్‌ను సందర్శకులు వాయిదా వేసుకోవాలని హైదరా బాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. అగ్నిప్ర మాదం కారణంగా ఘటనా ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించి ందని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉ ంచుకుని, సందర్శకులు తమ ఎగ్జిబిషన్ పర్యటనను రేపటికి ( ఆదివారం ) వాయిదా వేసుకోవా లని విజ్ఞప్తి చేశారు.

నాంపల్లిలో బచ్చా క్రిస్టల్ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల భవనంలో ఇద్దరు చిన్నారులతో సహా ఆరుగురు చిక్కుకున్నట్లు సమాచారం . ఫైరింజన్లు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని అనుమా నిస్తున్నారు.

గ్రౌండ్ ఫ్లోర్ నుంచి దట్టమైన పొగలు రావడంతో వారు బయటకు రాలేక పై అంతస్తుల్లోనే ఉండిపోయారు.

జేసీబీలు, భారీ క్రేన్ల సహాయంతో భవనం పైభా గంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమిస్తోంది.

# టీ హబ్‌లోకి ప్రభుత్వ ఆఫీసులు వద్దు.. నిర్ణయం మార్చుకున్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 24: టీ హబ్ ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉ న్న ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై ముఖ్యమంత్రి స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు.

టీ హబ్‌ను ప్రత్యేక స్టార్టప్‌ల కేంద్రంగానే గుర్తించాలని సీఎస్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్‌గా స్టార్టప్‌లకు కేంద్రంగా ఏర్పాటు చేసిన టీ హబ్‌లో ఇతర ఆఫీసులు ఉండకూడదని, అలాంటి ఆలోచనలుంటే విరమించుకోవాలని ఆదేశించారు.

# ఫోన్‌ట్యాపింగ్ కేసులో దోషులకు కఠిన శిక్షలు తప్పవు: మంత్రి జూపల్లి

హైదరాబాద్, జనవరి 24:ఫోన్‌ట్యాపింగ్ కేసులో దోషులను కఠినంగా శిక్షపడేలా చూస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణా రావుతెలిపారు. ఫోన్‌ట్యాపింగ్ అనేది చాలా దుర్మార్గమని.. దా నిని రాజకీయ కక్ష్య అని అనడం సరికాదని ఆయన అన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లా డుతూ.. ప్రజాస్వామ్య పద్ధతిలో దర్యాప్తు జరుగుతుందని స్పష్టం చేశారు. ఫోన్‌ట్యాపింగ్‌లో పాత్రధారులెవరో, సూత్రధారు లెవరో తెలియాల్సి ఉందన్న మంత్రి.. దీనిని దిగజారుడు తనమే అంటారని చెప్పుకొచ్చారు. ప్రజాధనంతో నడిచేది విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ అని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా దర్యాప్తు జరిపించవద్దా... అని ప్రశ్నిం చారాయన.

ఫోన్‌ట్యాపింగ్ కేసును నిష్పక్ష పాతంగా దర్యాప్తు చేస్తామని మం త్రి జూపల్లి తెలిపారు. ఫోన్.. ట్యాపింగ్ అవుతుందని వి.ప్రకాశ్ అనే వ్యక్తి ఆరోజే చెప్పారని ప్రస్తావించారు. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కూడా ఫోన్‌ట్యాపింగ్ అయిందని గతంలో మాట్లాడా రని గుర్తుచేశారు. ఐఏఎస్ అధికారులు ఆకునూరి మురళి సైతం ఈ అంశం గురించి మాట్లాడారని చెప్పుకొచ్చారు. మాజీ గవర్నర్ తమిళిసై ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని చెప్పారని ప్రస్తావించారు. మాజీ మంత్రి కేటీఆర్ సహా మరి కొందరి ఫోన్లు ట్యాపింగ్ అయ్యుండొచ్చని ఒప్పుకున్నారని జూపల్లి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నది ప్రజల సమస్యలు పరిష్కారం కోసమేనని స్పష్టం చేశారు.

కేటీఆర్‌కు 160 సీఆర్పీసీ కింద మాత్రమే నోటీసులు ఇచ్చారని.. నేరస్థులుగా పరిగణించలేదని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. సాక్షిగా సమాచారం కోసమే పోలీసులు కేటీఆర్‌ను విచారణకు పిలిచారన్నారు. తెలంగాణ ఉ ద్యమంలో కేసీఆర్‌తో పాటు కీలక పాత్ర పోషించిన కోదండ రామ్ నూ గతంలో అక్రమంగా అరెస్ట్ చేశారని వెల్లడించారు. చట్టం ప్రకారం నోటీసులిచ్చి పోలీసులు విచారిస్తారని చెప్పారు. ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు.. అమెరికాకు ఎందుకు వెళ్లిపోయారని నిలదీశా రు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అమెరికా నుంచి ఇండియాకు వచ్చారని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు రావడానికి చాలా కారణాలున్నాయని చెప్పారు. పార్టీలకు అతీతంగా అందరూ విచారణకు వచ్చారని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

# కాళేశ్వరం-మేడారానికి ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, జనవరి 24:మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం భూపాలపల్లి డిపో పరిధిలో మొత్తం నాలుగు క్యాంపులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ హిందు తెలిపారు. ఈమేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.

## కాళేశ్వరం-మేడారానికి ప్రత్యేక బస్సులు

మహదేవపూర్(కరీంనగర్): మేడారం మహా జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం భూపాలపల్లి డిపో పరిధిలో మొత్తం నాలుగు క్యాంపులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ హిందు తెలిపారు. భూపాలపల్లి(ఃష్ట్రబీజూజీశ్రీజూజీశ్రీశ్రీఎ) పట్టణంలో భూపాలపల్లి బస్‌స్టేషన్, కాటారంలో కాళేశ్వరం వెళ్లే మార్గంలో ఉన్న బస్‌స్టేషన్, కాళేశ్వరం లో కాళేశ్వరం బస్టాండ్, మహారాష్ట్రలోని సిరొంచ బస్‌స్టేషన్ పక్కన ఉన్న పార్కింగ్ ప్రదేశం నుంచి మేడారం అమ్మవారి గద్దెల వరకు మొత్తం 80 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు ఆమె తెలిపారు. భూపాలపల్లి క్యాంపు ఈనెల 25 నుంచి 31వ తేదీ వరకు కొనసాగుతుందని, మిగిలిన కాటారం, కాళేశ్వరం, సిరొంచ క్యాంపులు ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు ప్రత్యేక బస్సులు నడుస్తాయని ఆమె వివరించారు.

**చార్జీల వివరాలిలా..**

భూపాలపల్లి నుంచి మేడారం వరకు పెద్దలకు రూ.230, పిల్లలకు రూ.140, కాళేశ్వరం నుంచి మేడారం వరకు పెద్దలకు రూ.360, పిల్లలకు రూ.210, సిరొంచ నుంచి మేడారం వరకు పెద్దలకు రూ. 400, పిల్లలకు రూ.230 ఉ ంటుందని తెలిపారు.

ఈ ప్రత్యేక బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని భూపాలపల్లి, పరిసర ప్రాంతాల భక్తులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని డీఎం సూచించారు.

# మావోయిస్టులకు ఆశ్రయం ఇచ్చినట్టు ఆరోపణలు.. పోలీసుల దాడులు

నాగర్‌కర్నూల్, జనవరి 24: తెలంగాణ రాష్ట్రం అమ్రాబాద్ ప్రాంతంలో ఇవాళ (శనివారం) పోలీసులు విస్తృత దాడులు నిర్వహించారు. మావోయిస్టు సభ్యులకు ఆశ్రయం ఇచ్చినట్టు ఆరోపణల నేపథ్యంలో ప్రజా సంఘాల నాయకుల ఇళ్లలో పోలీసులు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో అడ్ల అంబయ్య, జక్క బాలయ్య నివాసాల్లో తనిఖీలు చేశారు.

ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆధ్వర్యంలో మావోయిస్టులకు షెల్టర్ ఇచ్చినట్టు పోలీసులకు నిఘా సమాచారం అందిన నేపథ్యంలో ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో ఆఖూజిఅ సెక్రటరీ సల్మాన్, ఆయన భార్య సుకుమ సహా మొత్తం ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. వారిని విచారణ కోసం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు ఇంకా అధికారిక వివరాలు వెల్లడించాల్సి ఉంది.

కాగా, ఈ సోదాల సమయ ంలో పోలీసులు కొన్ని డాక్యుమెంట్లు, మొబైల్ ఫోన్లు, సామాజిక సంఘాల సంబంధిత మెటీరియల్ స్వాధీనం చేసుకు న్నట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న వారిని విచారిస్తు న్నారు. మావోయిస్టు కనెక్షన్లు, ఆర్థిక సహాయం, లాజిస్టిక్స్ సపోర్ట్ వంటి అంశాలపై పోలీసులు దృష్టి సారించినట్టు తెలుస్తోంది.

అమ్రాబాద్ ప్రాంతం తెలంగాణలో మావోయిస్టు ప్రభావం ఉన్న ఏరియాల్లో ఒకటిగా పోలీసులు భావిస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇక్కడ పోలీసులు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అప్రమత్తంగా ఉన్నాయి. ఈ దాడులు మావోయిస్టు నెట్‌వర్క్‌ను బలహీనపరచడానికి, సపోర్టర్లను గుర్తించడంలో భాగమేనని పోలీస్ అధికారులు అంటున్నారు. ఇవి సమీప భవిష్యత్ లోనూ కొనసాగుతాయని పోలీసులు చెబుతున్నారు. అయితే, ప్రజా సంఘాల నేతల్ని అదుపులోకి తీసుకున్నా.. వారి బంధువులు, సహచరులు ఇది రాజకీయ హింస, ప్రజా ఉద్యమాలపై దాడి అని ఆరోపిస్తున్నారు.

# చెరువుగట్టు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆహార పరిరక్షణ పర్యవేక్షణ తనిఖీలు

నల్లగొండ రూరల్, జనవరి 24 : చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతి ర్మయి ఆధ్వర్యంలో ఆహార పరిర క్షణ శాఖ అధికారులు చెరువు గట్టులో భక్తులకు నాణ్యమైన, పరిశుభ్రమైన అన్నప్రసాదం అదేవిధంగా ఆహార పరిరక్షణ పర్యవేక్షణ తనిఖీలను శనివారం సాయ ంత్రం నిర్వహించారు. పర్యవేక్షణ తనిఖీలలో భాగంగా ఆలయ ఈఓ, ఆలయ సిబ్బంది తో కలిసి ఆహార పరిరక్షణ శాఖ అధికాంులు ఆలయ ప్రసాదం తయారీ కేంద్రాన్ని సమగ్రంగా తనిఖీ చేశారు. ప్రసాదం తయారీకి సంబంధించిన ముడి పదార్థాల స్వీకరణ, నిల్వ విధానాలు, తయారీ ప్రక్రియలు, పరికరాల శుభ్రత, నీటి వినియోగం, వ్యర్థా ల నిర్వహణ, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత తదితర అన్ని అంశా లను సవివరంగా పరిశీలిం చారు.

భక్తులకు అందిస్తున్న లడ్డూ, పులిహోరలను బ్యాచ్ వారీగా తనిఖీ చేయడం జరిగింది. ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ మొబైల్ ప్రయో గశాల ద్వారా తక్షణ స్పాట్ పరీక్ష లు చేపట్టారు. తనిఖీల సందం ర్భంగా గమనించిన లోపాలు, మెరుగు పరచాల్సిన అంశాలను నమోదు చేసి, ఆహార భద్రత, పరిశుభ్రతను మరింత మెరుగ ుపరచేందుకు అవసరమైన పరిశీ లనలు, సవరణ చర్యలను చేప ట్టాలని ఆలయ ఈఓకు సూచిం చారు. అలాగే ప్రసాదం తయారీ కేంద్రాల నిర్వాహకులు, సిబ్బం దికి ఆహార తయారీ సమయంలో అనుసరించాల్సిన ప్రామాణిక విధానాలు, పరిశుభ్రత, శానిటే షన్, భద్రతా నిబం ధనలపై అవగాహన కల్పించా రు.అదేవిధంగా, ఆలయ పరిస రాలలో ఉన్న తినుబం డారాలు విక్రయించే వ్యాపారుల ను కూడా తనిఖీ చేసి, ఆహార భద్రతకు సంబంధించిన సూచన లు అందచేశారు. కొన్ని ఆహార పదార్థాల నమూనాలను సేకరిం చి, ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ద్వారా స్పాట్ పరీక్ష లు నిర్వహించడంతో పాటు, మరి ంత పరీక్షల నిమిత్త ం ప్రయోగ శాలకు పంపించారు. ఈ సందర్భంగా నాసిరకమైన, కల్తీకి లోనయ్యే అవకాశం ఉన్న ఆహార పదార్థాలను విక్రయిం చకుండా, నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహార పదార్థాలను మాత్రమే విక్రయించాలని వ్యాపా రులకు అవగాహన కల్పించారు. ఉత్సవా లకు హాజరయ్యే భక్తులకు ఎలా ంటి అసౌకర్యం కలగకుం డా, పరిశుభ్రమైన, సురక్షితమైన ఆహారం, అన్నప్రసాదం అందే విధంగా ఆహార పరిరక్షణ శాఖ ఈ పర్యవేక్షణ తనిఖీలను నిరంత రం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల కాలమ ంతా ఆహార నాణ్యతపై కఠిన పర్య వేక్షణ కొనసాగుతుందని వెల్లడిం చారు. ఆలయ పరిసర ప్రాంగణ ంలో విక్రయదారులు నిషేధిత పదా ర్థాలను, హానికర మైనటువ ంటి రసాయనాలతో కూడిన ఆహార పదార్థాలను విక్రయించ వద్దని, గుట్కా పొగాకు లాంటివి నమిలి ఆలయ పరిసర ప్రాంతాల ను అపరిశుభ్రం చేయకూడదని ఒకవేళ ఇలాంటి నిబంధనలను ఉల్లంఘించిన ఎడల ఆహార పరిరక్షణ ప్రమాణాల చట్టం ప్రకారం కఠినంగా శిక్షించబడతారన్నారు.

# ప్రజల రక్షణ కోసం 24X7 పనిచేస్తాం

-ప్రజా భద్రతే...పోలీసుల లక్ష్యం
-శిక్షణ తరగతులతో పని తీరు మెరుగుపడుతుంది
-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



వరంగల్, జనవరి 24:ప్ర జా రక్షణకై 247 పనిచేయా ల్సిన బాధ్యత పోలీసులపై ఉందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గుర్తు చేశారు. పోలీ సులు ప్రజా సేవకులని మరువ కుండ మరింత బాధ్యతగా పని చేయాలన్నారు. శిక్షణ తరగతులతో పోలీసులు మరింత సమర్థ వంతులుగా తయారవుతారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు పదిహేను రోజుల పాటు నిర్వహి ంచిన పున:శ్చరణ శిక్షణ తరగతు లు శనివారం ముగిసాయి.

ఈ ముగింపు కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ సిబ్బంది నిర్వహించిన పోలీస్ పరేడ్ ను తిలకించారు. అనంతరం పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ నిరంత రం సాధన చేయడం ద్వారా విధుల్లో మరింత రాణించ గలమన్నారు. పున:శ్చరణ శిక్షణ తరగతుల ద్వారా నేర్చుకున్నా అంశాలపై సిబ్బంది పట్టు సాధించాలన్నారు. ఈ శిక్షణలో వివిధ విభాగా ల్లో ప్రతిభ కన బరిచిన సిబ్బందికి రివార్డులను అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డీసీపీ దార కవిత, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ట్రైనీ ఐ. పీ. ఎస్ మనీషా నెహ్రా, ఏసీపీలు డాక్టర్ మూల జితేందర్ రెడ్డి, నాగయ్య, సురేంద్ర, అంతయ్య, ఆర్. ఐ లు సతీష్, చంద్రశేఖర్, శ్రీధర్ లతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అమెరికాలో భార్య, ముగ్గురు బంధువులను కాల్చి చంపిన భారతీయ వ్యక్తి

వాషింగ్టన్, జనవరి 24: అమెరికాలో నివసించే భారతీయ వ్యక్తి దారుణానికి పాల్పడ్డాడు. కుటుంబ కలహాల కారణంగా భార్య, ముగ్గురు బంధువులను కాల్చి చంపాడు. భయాందోళన చెందిన ఇరు కటుంబాలకు చెందిన ముగ్గురు పిల్లలు అల్మా రాలో దాక్కున్నారు. అమెరికా లోని జార్జియా రాష్ట్రంలో ఈ సంఘటన జరిగింది. 51 ఏళ్ల విజయ్ కుమార్, 43 ఏళ్ల భార్య మీము డోగ్రా, 12 ఏళ్ల చైల్డ్‌తో కలిసి అట్లాంటాలో నివసిస్తు న్నాడు. వారి ఇంట్లో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది.

కాగా, శుక్రవారం విజయ్ కుమార్ తన కుటుంబంతో కలిసి బ్రూక్ ఐవీ కోర్ట్‌లోని బంధువుల ఇంటికి కారులో వెళ్లాడు. అక్కడ భార్య, బంధువులతో మరింత గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో భార్య మీము, బంధువులైన 33 ఏళ్ల గౌరవ్ కుమార్, 37 ఏళ్ల నిధి చందర్, 38 ఏళ్ల హరీష్ చందర్‌ను గన్‌తో కాల్చి చంపాడు. మరోవైపు విజయ్ కుమార్ సంతానంతోపాటు బంధువుల కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లలు ఈ కాల్పుల ఘటనతో భయాందోళన చెందారు.


ఆహ్వానం

తెలుగు సాహితీవనం ఆధ్వర్యంలో
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో
పుస్తక ఆవిష్కరణ సభ



విశ్వసాహిత్యం
ప్రపంచ ప్రఖ్యాత గ్రంథాల పరిచయం
(వ్యాస సంకలనం)
తెలుగు సాహితీవనం 10వ ప్రచురణ

సభాధ్యక్షులు
శాంతి కృష్ణ
ముఖ్య అతిథి
డా. సి. మృణాళిని
గ్రంథ పరిచయం
ఆడెపు లక్ష్మీపతి
ఆత్మీయ అతిథి
డా. కృష్ణారావు రెడ్నం

గౌరవ అతిథులు
అంపశయ్య నవీన్
ఏనుగు నరసింహారెడ్డి
చెలమచర్ల భాస్కర్ రెడ్డి
సత్యాజీ
స్వాతి శ్రీపాద
చమన్
సంపత్ కుమార్
కొల్లూరి సోమశంకర్

సమన్వయం
సుమన ప్రణవ్
వందన సమర్పణ
కంచిపాటి వెంకట్

తేదీ: 29.01.2026 గురువారం,
ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 1గంట వరకు
వేదిక: రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్, హైదరాబాద్

# దేశాభివృద్ధికి ఊతమిస్తున్న భారత పర్యాటకం

## (25 జనవరి "జాతీయ పర్యాటక దినోత్సవం" సందర్భంగా)

ప్రపంచ దేశాల్లో 5వ అతి పెద్ద పర్యాటక మార్కెట్ కలిగిన దేశంగా భారత్ నిలుస్తూ 2027 నాటికి 3వ అతి పెద్ద పరిశ్రమగా పర్యాటకాన్ని నిలపడానికి జోరుగా పథక రచనలు, అమలు జరుగుతుండడం హర్షదాయకం. భారత పర్యాటక రంగంలో సాంస్కృతిక, సాహస, పర్యావరణ లేదా ఎకో, వైద్య, వంట, క్రీడ, గ్రామీణ, ఆధ్యాత్మిక, వ్యాపార పర్యాటక విభాగాలు దేశ వైవిధ్యత, వారసత్వ సంపద, సమాజ అందాలను పర్యాటకులకుకనుల విందు చేస్తున్నాయి. దేశ ఆర్థికాభివృద్ధి, పర్యాటక కేంద్రాల అభివృద్ధి, స్థానిక ఆర్థిక పరిపుష్టి, ఉద్యోగ కల్పన, జిడిపీలో వృద్ధి, ప్రాంతీయ అభిభివృద్ధి, సాంస్కృతుల సంరక్షణ, విదేశీ మారక ద్రవ్యం, సాంస్కృతిక వినిమయం, మౌళిక వనరుల కల్పన లాంటి ప్రయోజనాలతో పర్యాటకం దేశ అభ్యున్నతికి తన వంతు బాధ్యతను నిర్వహిస్తున్నది. "ట్రావెల్ టూరిజం అభివృద్ధి సూచిక-2024" ప్రకారం 119 దేశాల జాబితాలో భారత్‌కు 39వ స్థానం కల్పించబడింది. ఇదే జాబితాలో 2021లో భారత దేశ స్థానం 54గా నమోదు అయ్యింది.

### సమ్మిళిత సుస్థిరాభివృద్ధికి పర్యాటక పరిశ్రమ:

పర్యాట పరిశ్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి ఆ రంగాన్ని దినదినం సమగ్రాభివృద్ధి చేయడం, దేశ ఆర్థికానికి ఊపిరులూదడం, సంస్కృతి వారసత్వ సంపదలను కాపాడడం, దేశ విదేశీ పర్యాటకులన ప్రోత్సహించడం లాంటి అంశాలను అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 25 జనవరి రోజుల "జాతీయ పర్యాటక దినోత్సవం" నిర్వహించడం జరుగుతున్నది. స్వతంత్ర భారతంలో "ఇంక్రెడిబుల్ ఇండియా లేదా అపురూప భారతం" అనే నినాదంతో పర్యాటక రంగానికి పెద్ద పూట వేయాలని భావించి 1948లో జాతీయ పర్యాటక దినం ప్రారంభించడం జరిగింది. జాతీయ పర్యాటక దినం-2026 ఇతివృత్తంగా "సమ్మిళిత, సుస్థిర, బాధ్యతాయుత అభివృద్ధిలో పర్యాటకం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పర్యాటక పరిశ్రమ విస్తరణతో ఆయా ప్రాంతాల అన్ని వర్గాల ప్రజలు లాభపడడంతో సమ్మిళిత అభివృద్ధి సుసాధ్యం అవుతున్నది.

### భారత్‌లో విస్తరిస్తున్న పర్యాటక పరిశ్రమ:

2019లో భారతంలో పర్యాటక ద్రవ్య వినియోగం 127 బిలియన్ డాలర్లు ఉండగా, 2023లో 174 బిలియన్ డాలర్లకు పెరిగింది. పర్యాటక పరిశ్రమతో దేశ ఆర్థికాభివృద్ధి ఎంతగానో జరుగుతున్నది. దేశ పర్యాటక పరిశ్రమ గత ఏడాది రూ:21 ట్రిలియన్ల జిడిపీకి జమకాగా, 43 మిలియన్ల ఉద్యోగాలు కల్పించబడి, 2023-24లో 2.3 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం లభించడం విశేషంగా చెప్పుకోవాలి. భారత పర్యాటకంలో 65 శాతం వరకు తమిళనాడు, యూపీ, మహారాష్ట్ర, కర్నాటక, ఏపీ అనే ఐదు రాష్ట్రాలు మాత్రమే నమోదు చేసుకుంటున్నాయి. వైవిధ్యభరిత భారతంలో తాజ్‌మహల్, అజంతా ఎల్లోరా గుహలు, మహాబలిపురం, హంపీ, హవా మహల్, ఆగ్రా ఫోర్ట్, చార్మినార్ లాంటి ప్రధాన ప్రదేశాలతో పాటు పుష్కర ఫేర్లు, తాజ్ మహోత్సవ్, సూరజ్ కుండ్ మేళా, కుంభ మేళా లాంటివి కూడా విశేషంగా దేశ విదేశ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రయాగ్ రాజ్‌లో నిర్వహిస్తున్న 45 రోజుల మహా కుంభ మేళాకు దాదాపు 40 కోట్ల భక్తులు హాజరు అవుతారని అంచనా వేశారు. వీటికి తోడుగా అందమైన బీచ్‌లు, హిల్ స్టేషన్స్, అద్భుత వారసత్వ కట్టడాలు, సుందర సహజ ప్రకృతి కమనీయాలు, మనసును మెప్పించే బ్యాక్‌వాటర్ అలలు, ఆధ్యాత్మిక కేంద్రాలు దేశ పర్యాటక పరిశ్రమకు పట్టుకొమ్మలుగా నిలుస్తున్నాయి.

### భారత పర్యాటక మంత్రిత్వ శాఖ చొరవ:

భారత ప్రభుత్వం, పర్యాటక మంత్రిత్వ శాఖ నేతృత్వంలో పలు పర్యాటక ప్రోత్సాహక పథకాలను ప్రకటిస్తూ, ఆచరణలో పెట్టడంతో ఈ రంగం దినదినాభివృద్ధిని నమోదు చేసుకుంటున్నది. మౌళిక వసతుల కల్పన, సేవల విస్తరణ, దేశ విదేశీ పర్యాటకాలను ఆకర్షించడం లాంటి లక్ష్యాలను సుసాధ్యం చేయడానికి "ఇంక్రెడిబుల్ ఇండియా 2.0", "స్వదేశీ దర్శన్ పథకం", "దేఖో అప్నా దేశ్", "ప్రసాద్ స్కీమ్", "నిచే టూరిజం", "ఈ-విసా సౌకర్యం", "జిఎస్‌టి తగ్గింపు", "నిధి+ డిజిటల్ పథకం" లాంటివి ఆచరణలో పెట్టబడినవి.

ఆర్థికాభివృద్ధితో పాటు ఉద్యోగ కల్పన, స్థానిక ప్రదేశాల అభివృద్ధి, మౌళిక వసతుల పెంపు, లాంటివి పర్యాటక పరిశ్రమతో సుసాధ్యం కావడం వల్ల ఆ రంగాన్ని మరింత విస్తరించడానికి ప్రభుత్వాలతో పాటు సాధారణ పౌర సమాజం కూడా తమ వంతు కర్తవ్యాలను నిర్వహించి "మేరా భారత్ మహాన్" అంటూ నినదిద్దాం, భరతమాత సౌందర్యాన్ని ఇనుమడింపజేద్దాం.



- ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# శిక్షాపత్రి ద్విశతాబ్ది మహోత్సవం సందర్భంగా ప్రసంగించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, జనవరి 24:శిక్షాపత్రి ద్విశతాబ్ది మహోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన సందేశాన్ని ఇవాళ వీడియో ద్వారా పంచుకున్నారు. భగవాన్ స్వామినారాయణ్ రచించిన శిక్షాపత్రి 200 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భానికి మనమంతా సాక్షులమని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ద్విశతాబ్ది వేడుకలు జరుపుకోవటం, ఈ పవిత్రమైన కార్యక్రమంలో భాగస్వాములు కావటం అందరికీ దక్కిన అదృష్టమన్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో సాధువులకు శిరస్సు వంచి నమస్కరించిన ప్రధానమంత్రి శ్రీ మోదీ, ద్విశతాబ్ది వేడుకల సందర్భంగా భగవాన్ స్వామి నారాయణ్ బోధనలను అనుసరిస్తున్న కోట్ల మంది భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

భారత్ ఎల్లప్పుడూ జ్ఞానయోగ మార్గానికి అంకితమై ఉందని, వేల ఏళ్ల నాటి వేదాలు నేటికీ స్ఫూర్తినిస్తున్నాయని శ్రీ నరేంద్ర మోదీ తెలిపారు. వేదాల్లోని జ్ఞానంతో మన రుషులు, మునులు కాలానుగుణంగా నూతన వ్యవస్థలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. వేదాల నుంచి ఉపనిషత్తులు, ఉపనిషత్తుల నుంచి పురాణాలు ఉద్భవించాయని.. శృతి, స్మృతి, కథావచనం, సంకీర్తనల ద్వారా ఈ సంప్రదాయం నేటికీ శక్తిమంతంగా కొనసాగుతుందని పీఎం అన్నారు.

గొప్ప సాధువులు, దార్శనికులు, మేధావులు వివిధ యుగాల్లో ఆయా పరిస్థితులకు తగినట్లుగా మన సంప్రదాయానికి కొత్త అధ్యాయాలను జోడించారని పీఎం స్పష్టం చేశారు. భగవాన్ స్వామి నారాయణ్ జీవితం ప్రజా విద్య, ప్రజా సేవతో ముడిపడి ఉన్నట్లు అందరికీ తెలుసన్నారు. ఈ అనుభవాలని సరళమైన పదాలతో వివరించారని, శిక్షాపత్రి ద్వారా జీవితానికి సరైన మార్గదర్శకత్వాన్ని భగవాన్ స్వామినారాయణ్ అందించారని కొనియాడారు.

శిక్షావత్రి నుంచి మనం నేర్చుకున్న కొత్త పాఠాలను, వాటి ఆదర్శాలను దైనందిన జీవితంలో ఎలా ఆచరణలో పెడుతున్నామో అంచనా వేసేందుకు ద్విశతాబ్ది వేడుకలు గొప్ప అవకాశాన్ని కల్పిస్తాయని ప్రధానమంత్రి అన్నారు. ఆధ్యాత్మిక సాధన, ప్రజాసేవకు ప్రతీక భగవాన్ స్వామి నారాయణ్ జీవితమని కొనియాడారు. సమాజం, దేశం, మానవాళి కోసం ఆయన అనుచరులు అంకితభావంతో నేడు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రధానమంత్రి తెలిపారు. విద్య, వైద్యం, రైతు సంక్షేమం, నీటి సంరక్షణకు సంబంధించిన ప్రాజెక్టులు ప్రశంసనీయమన్నారు. సామాజిక సేవ పట్ల బాధ్యతలను సాధువులు నిరంతరం విస్తరించటం ఎంతో స్ఫూర్తిదాయకమని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

స్వదేశీ, స్వచ్ఛతా వంటి ప్రజా ఉద్యమాలతో దేశం ముందుకు సాగుతోందని, "ఒకల్ ఫర్ లోకల్" మంత్రం ప్రతి ఇంటికీ చేరుతోందని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

ఇలాంటి ప్రచార కార్యక్రమాలతో ప్రయత్నాలు ముడిపడినప్పుడు, శిక్షాపత్రి ద్విశతాబ్ది వేడుకలు చిరస్మరణీయంగా మారతాయని అభిప్రాయపడ్డారు.

ప్రాచీన రాతప్రతులు, తాళపత్ర గ్రంథాల పరిరక్షణకు జ్ఞాన భారతం మిషన్‌ను దేశం ప్రారంభించిందని, మేధోపరమైన సంస్థలన్నీ దీనికి మరింత సహకారం అందించాలని కోరారు. భారతదేశ ప్రాచీన జ్ఞానాన్ని, దాని గుర్తింపును తప్పనిసరిగా కాపాడుకోవాలని, ఇలాంటి సంస్థల సహకారంతో జ్ఞాన భారతం మిషన్ విజయం, కొత్త శిఖరాలను అధిరోహిస్తుందని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

దేశం ప్రస్తుతం గొప్ప సాంస్కృతిక మహోత్సవమైన సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌ను జరుపుకుంటోందని, సోమనాథ్ ఆలయం మొదటిసారి ధ్వంసమైనప్పటి నుంచి ఇప్పటి వరకు వేల ఏళ్ల ప్రయాణాన్ని ఈ పండుగ ద్వారా దేశం స్మరించుకుంటోందని శ్రీ నరేంద్ర మోదీ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ వేడుకలో భాగస్వాములు కావాలని, దీని ఉద్దేశాన్ని సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రధానమంత్రి కోరారు. భగవాన్ స్వామినారాయణ్‌ను అనుకరించే వారి కృషి ద్వారా భారత్ అభివృద్ధి ప్రయాణానికి ఆయన ఆశీస్సులు నిరంతరం ఉంటాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ ప్రసంగాన్ని ముగించారు.

## రోజ్‌గార్ మేళా ద్వారా ప్రభుత్వ శాఖల్లో కొత్తగా ఎంపికైన 61,000కు పైగా యువతకు నియామక పత్రాలను అందించనున్న పీఎం

న్యూఢిల్లీ, జనవరి 24: వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థల్లో18వ రోజ్‌గార్ మేళాలో భాగంగా కొత్తగా ఎంపికైన 61,000కు పైగా యువతకు 24 జనవరి 2026న ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామక పత్రాలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అందించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించనున్నారు.

ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలనే ప్రధానమంత్రి సంకల్పాన్ని ఆచరణలోకి తీసుకురావడానికి ఉద్దేశించిన కీలకమైన కార్యక్రమమే రోజ్‌గార్ మేళా. దీన్ని ప్రారంభించిన దగ్గర నుంచి దేశ వ్యాప్తంగా జరిగిన కార్యక్రమాల ద్వారా ఇంతవరకు 11 లక్షలకు పైగా నియామక పత్రాల పంపిణీ జరిగింది.

దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో 18వ రోజ్‌గార్ మేళా నిర్వహిస్తారు. భారతదేశంలోని పలు ప్రాంతాల నుంచి ఎంపికైన నూతన అభ్యర్థులు భారత ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో చేరనున్నారు. ఇందులో ముఖ్యంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం, ఉన్నత విద్యా విభాగంతో పాటు ఇతర కీలక విభాగాల్లో విధుల్లో చేరతారు.

# పోటీ ప్రపంచంలో రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్‌మెంట్, సృజనాత్మకత అవసరం.

-రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
-దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన?2026 ముగింపు వేడుకల్లో పాల్గొన్న మంత్రి .



సంగారెడ్డి, జనవరి 24 (నేటి నిజం ప్రతినిధి) పోటీ ప్రపంచంలో రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్మెంట్, సృజనాత్మకత అవసరమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

సంగారెడ్డి జిల్లా కొల్లూరు గ్రామంలోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన-2026 ముగింపు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల వైజ్ఞానిక ఆవిష్కరణల స్టాళ్లను పరిశీలించి, వాటి ఉపయోగాలు, సాంకేతిక అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఆలోచనా విధానం, సృజనాత్మకతను ప్రశంసించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో మన పిల్లలు రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్ మెంట్, సృజనాత్మకత తప్పనిసరిగా అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రాథమిక విద్య నుంచి ప్రతి నియోజక వర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తూ విద్యా రంగాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్‌తో కూడిన క్వాలిటీ ఎడ్యుకేషన్, అలాగే మెరుగైన వైద్య సేవలను సామాన్యులకు ఉచితంగా అందించడం తెలంగాణ ప్రభుత్వ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాస్థాయిలోనే 90 శాతం వైద్య చికిత్సలు అందేలా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని, సూపర్ స్పెషాలిటీ సేవల కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజా వైద్యాన్ని పటిష్టం చేస్తున్నామని తెలిపారు.

నర్సింగ్ వృత్తిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తోందని, నర్సింగ్ విద్యార్థులు విదేశాల్లో సేవలందించేందుకు జపనీస్, జర్మన్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ అందిస్తున్నామని మంత్రి వివరించారు.విద్యార్థులు సృజనాత్మకత, స్కిల్, క్వాలిటీ, భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు.

ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో ఆలోచనా శక్తి, సృజనాత్మకత, ఐక్యూ స్థాయిని పెంచుతాయని అన్నారు.

ఈ ప్రదర్శనలో అద్భుతమైన ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు మంత్రి నగదు బహుమతులు, షీల్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులను మంత్రి అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య, అంజి రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్, ఎస్సిఆర్టి డైరెక్టర్ రమేష్, అదనపు కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ సీఈఓ రామ కృష్ణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక అభివృద్ధికి భూసేకరణను ప్రక్రియను వేగవంతం చేయాలి

-చెల్లించిన పరిహారం వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలి
-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య.

సంగారెడ్డి జనవరి 24(నేటి నిజం ప్రతినిధి)జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి కి భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని, అలాగే భూములు ఇచ్చిన రైతులకు పరిహార అవార్డులు సకాలంలో చెల్లించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో టీజీఐఐసీ ఈడీ వీరారెడ్డి తో కలిసి టీజీఐఐసీ భూసేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి కోసం జిల్లాలో చేపట్టిన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు భూసేకరణ పూర్తైన భూముల రికార్డు మ్యాపులను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు చెల్లించిన పరిహారం వివరాలు, ఇంకా చెల్లించాల్సిన పెండింగ్ మొత్తాల వివరాలను సమగ్రంగా నివేదిక రూపంలో సమర్పించాలని సూచించారు. గతంలో కేటాయించిన నిధుల వినియోగంపై కూడా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, నిమ్స్ ప్రత్యేక అధికారిణి విశాలాక్షి, సంగారెడ్డి ఆర్డీవో రాజేష్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆహ్వానం
అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ హైదరాబాద్ మరియు విశ్వసాహితి
సంయుక్తంగా నిర్వహిస్తున్న
"కళాప్రపూర్ణ" "కృష్ణానంద" డాక్టర్ పోతుకుచి సాంబశివరావు గారి
జయంతి మహోత్సవం మరియు కవిగాయక సమ్మేళనం
తేది : 27-1-2026, మంగళవారం ఉ॥ 10.30 గం॥లకు
వేదిక : అశోక్ నగర్ సంస్కృతి కేంద్రం, అశోక్‌నగర్, హైదరాబాద్-500020.
సభా కార్యక్రమం
ముఖ్య అతిథులు : డా॥ ఏనుగు నరసింహారెడ్డి గారు
సంచాలకులు, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ
సభాధ్యక్షులు : ఆచార్య కడారి సత్యమూర్తి
అధ్యక్షులు - ఎబిబిఎస్ఎస్, హైదరాబాద్
విశిష్ట అతిథులు : ఆచార్య టి. గౌరీ శంకర్ గారు
పూర్వ రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయము
ఆత్మీయ అతిథులు: శ్రీ బైసా దేవదాస్ గారు సంపాదకులు, నేటినిజం
కార్యక్రమ నిర్వహణ: శ్రీమతి గోళ్లమూడి పద్మావతి
అధ్యక్షులు, మహిళా విభాగం ఎబిబిఎస్ఎస్
శ్రీ ఎన్.వి. రఘువీర్ ప్రతాప్
ప్రధాన కార్యదర్శి, ఎబిబిఎస్ఎస్
అతిథులచే కవులకు సత్కారం
కవులు తమ పేర్లు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని మనవి)
ఫోన్ నెంబర్లు : 9618895543, 9440551552
కార్యవర్గం :
అఖిల భారతీయ భాష సాహిత్య సమ్మేళన్, హైదరాబాద్

# శ్రీ నారాయణ ధర్మ సంఘం ట్రస్టు స్వామీజీలను కలిసిన ప్రధాని

న్యూఢిల్లీ, జనవరి 24:వర్కాలలోని శివగిరి మఠంలో శ్రీ నారాయణ ధర్మ సంఘం ట్రస్టు స్వామీజీలతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు భేటీ అయ్యారు.

సామాజిక సేవ, విద్య, ఆధ్యాత్మికత, సమాజ సంక్షేమంలో స్వామీజీల అంకితభావాన్ని ప్రధానమంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. దేశ సామాజిక నిర్మాణంలో వారి కృషి ఎన్నటికీ నిలిచి ఉంటుందన్నారు.

కలకాలం నిలిచే శ్రీ నారాయణ గురు ఆదర్శాలతో పుట్టిన ఈ ట్రస్టు.. తన కార్యకలాపాలతో సమాజంలో సమానత్వం, సామరస్యం, గౌరవాన్ని పెంపొందిస్తోందని ప్రధానమంత్రి కొనియాడారు.

సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రధానమంత్రి ఇలా పేర్కొన్నారు:

"వర్కాలలోని శివగిరి మఠం శ్రీ నారాయణ ధర్మ సంఘం ట్రస్టు స్వాములను కలిశాను. సామాజిక సేవ, విద్య, ఆధ్యాత్మికత, సమాజ సంక్షేమం వంటి రంగాల్లో అంకితభావంతో కూడిన వారి కృషి మన సమాజ నిర్మాణానికి శాశ్వత తోడ్పాటును అందించింది.

కలకాలం నిలిచే శ్రీ నారాయణ గురు ఆదర్శాల నుంచి స్ఫూర్తిని పొందిన వారు.. సమాజంలో సమానత్వం, సామరస్యం, గౌరవాన్ని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు."

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

కర్నూల్, జనవరి 24: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, సైబర్ నేరగాళ్లు సామాన్య ప్రజలను మోసగించేందుకు వివిధ రకాల తప్పుడు లింకులు, నకిలీ సందేశాలు, ఫోన్ కాల్స్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని , సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం విజ్ఞప్తి చేశారు. గణతంత్ర దినోత్సవ బహుమతులు, అమర వీరులైన జవాన్లకు విరాళాలు, డొనేషన్స్ , ఫ్లాగ్ పంపిణీకి డబ్బులు వంటి నకిలీ వెబ్ లింకులు పంపి వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం, ఓటీపీలు సేకరించి మోసాలకు పాల్పడుతుంటారని ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు.

సోషల్ మీడియా లేదా వాట్సాప్ ద్వారా వచ్చే ఆఫర్లను నమ్మరాదు. అధికారిక వెబ్‌సైట్‌లు మరియు ధృవీకరించిన సమాచారాన్నే నమ్మాలి. మీ వ్యక్తిగత సమాచారం పాన్‌కార్డు, ఆధార్ కార్డు, ఓటిపిలు అపరిచిత లింక్‌లలో పంచుకోవద్దన్నారు. ఎలాంటి అనుమానాస్పద లింకులు వచ్చినా క్లిక్ చేయకుండా ఉండండి. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే స్థానిక పోలీసులకు లేదా సైబర్ ల్యాబ్ పోలీసులకు ఫిర్యాదు చేయండన్నారు. ఫిర్యాదులకు నేషనల్ సైబర్ హెల్ప్ లైన్: 1930, వెబ్‌సైట్: లో ఫిర్యాదును నమోదు చేయాలని కర్నూలు ఎస్పీ తెలిపారు. మీ సమాచారం గోప్యంగా ఉంటుందని బాధితులు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని జిల్లా ప్రజలకు కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# భీమిలిలో దారుణ సంఘటన..

-విద్యార్థినిపై తోటి విద్యార్థి అత్యాచారం
-పోలీసుల అదుపులో నిందితుడు..

అమరావతి, జనవరి 24: భీమిలిలో దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. ఈ రోజు వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టిస్తుంది. భీమిలి పరిసర ప్రాంతాలలో ఉన్న ఓ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిపై అదే కళాశాలలో చదువుతున్న విద్యార్థి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినికి అదే కళాశాలలో చదువుతున్న విద్యార్థి ఇన్ స్టాగ్రామ్ లో పరిచయం ఏర్పడడంతో చనువుగా ఉంటూనే బుధవారం రాత్రి ఆమెపై ఆ విద్యార్థి అత్యాచారానికి పాల్పడినట్టు సమాచారం. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో భీమిలి పోలీసులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. వివరాలను గోప్యంగా ఉంచుతూ భీమిలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# జాతర డ్యూటీలు చేసే వారంతా అప్రమత్తంగా ఉండాలి

## -దుమ్ము, ధూళి, చలి తీవ్రతల బారిన పడొద్దు
## -హెల్త్ కేర్ మరువొద్దు, డ్యూటీని నిర్లక్ష్యం చేయొద్దు
## -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
## -50 వేల మాస్కులందించిన సీసీఎస్ పోలీసులు

వరంగల్, జనవరి 24: ప్రతి రెండేళ్ళకొకసారి వచ్చే మేడారం మహా జాతరలో విదులు నిర్వర్తిం చేందుకు పోలీసులు సన్నద్ధమ య్యారు. 5 రోజుల పాటు జన సంద్రంతో సాగే జన జాతరకు తరలి వచ్చే భక్తుల సేవలో నిమ



గ్నమయ్యే పోలీసులు ఈమారు ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారిం చారు. మేడారం మహా జాతరలో దుమ్ము, ధూళితో పాటు ఎముక లు కొరికే చలి తీవ్రత బాధిస్తోంది. జన జాతరలో తలెత్తే సమస్యలను పోలీస్ ఉన్నతాధికారులు ముంద స్తుగానే గుర్తించి పోలీస్ సిబ్బం దిని అప్రమత్తం చేస్తున్నారు. జాతర విధులు నిర్వర్తించి అనారోగ్యాల బారిన పడకుండా ఉండే ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అప్రమత్తం చేస్తున్నా రు. మేడారం మహా జాతరలో ప్రధాన పాత్రను పోషించే పోలీస్ ఫోర్స్ ఆరోగ్య పరిరక్షణకై అధికా రులు చొరవను చూపుతున్నారు.

వచ్చే వారంలో ప్రారంభం కానున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర విధులు నిర్వహించేందుకు తరలి వెళ్ళే పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం మాస్కులు సమకూర్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్ర డ్రగ్స్ ఔషధ గిడ్డంగుల విభాగం సహకారంతో యాభై వేల మాస్కులను సీసీఎస్ పోలీసులు సేకరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా పోలీస్ ఫోర్స్ కు అందించేందుకు గాను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ప్రధానంగా రోడ్డు మార్గంలో విధులు నిర్వహించే పోలీసులు తప్పని సరిగా మాస్కు లు ధరించే విధంగా పోలీస్ అధికారులు చొరవ చూపాల న్నారు. దుమ్ము, ధూళి బారిన పడకుండా చేసుకోవాలన్నారు. మాస్కులు ధరించక పోతే ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తే ప్రమాదముందని ఎత్తి చూపారు.

చలి తీవ్రత బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసులు జాతర డ్యూటీకి ప్రాధాన్యమిస్తూనే హెల్త్ కేర్ పై ఫోకస్ చేయాలని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార. కవిత, ఈస్ట్ జోన్ డిసివి అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు, బాలస్వామి, రాయల ప్రభాకర్ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్ర డ్రగ్స్ ఔషధ గిడ్డంగుల ఇంచార్జి డా. భాస్కర్ రావు ఏసీపీలు నదయ్య, జాన్ నర్సింహులు, సురేంద్ర, ప్రశాంత్ రెడ్డి, సత్యనారాయణ, సీసీఎస్, పర్వతగిరి ఇన్స్ స్పెక్టర్లు ఆలే. రాఘవేందర్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలి

-కొత్త కమిషనర్ జి వెంకటరామిరెడ్డి



అమరావతి, జనవరి 24:మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నెల రోజులకే క్షేత్రస్థాయి పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఎలాంటి సమాచారం లేకుండా కొత్త కమిషనర్ రంగంలోకి దిగడంతో క్షేత్రస్థాయిలోని ఉ ద్యోగులు, సిబ్బందికి చలిలో చెమటలు పట్టాయి. అధికారులకు ముందస్తుగా సమాచారం ఇవ్వకుండానే కొత్త కమిషనర్ జి వెంకటరామిరెడ్డి పట్టణంలోని వివిధ వార్డులో ఈ రోజు ఉదయం సరిగ్గా 5 గంటలకు ప్రత్యక్షమయ్యారు.

వార్డులోని హౌసింగ్ బోర్డు చైతన్య స్కూల్ లో కాలనీలో తిరుగుతూ పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. చెత్త ట్రాక్టర్ సమయం ప్రకారం వస్తుందా.. వస్తుంటే మీరెందుకు వీధుల్లో చెత్త వేస్తున్నారని కమిషనర్ అక్కడి మహిళలను ప్రశ్నించారు. ఇక నుంచి చెత్తను వీధుల్లో.. రోడ్ల వెంట వేస్తే భారీగా జరిమానా విధించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇంట్లోని చెత్తా చెదారాన్ని మున్సిపల్ వాహనంలోని సిబ్బందికి అందించాలని మహిళలకు సూచించారు. తాగునీరు ఎంత సేపు వస్తుంది, ఏ సమయంలో వస్తుంది.. అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మురుగు కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పారిశుద్ధ్యం నిర్వహణలో ఎక్కడా లోపాలు రావద్దని సంబంధిత అధికారులకు సూచించారు. ఆస్తి పన్ను చెల్లింపులు సక్రమంగా ఉండాలని, వార్డు ఆఫీసర్లకు రోజు వారి టార్గెట్ విధించి వంద శాతం పన్ను వసూలు చేసేలా చూడాలన్నారు.

అదే కాలనీలో ఉన్న బాయ్స్ హాస్టల్ ను పరిశీలించారు. కాలనీలో నీటికి సంబంధించి అధికారులను ఆరా తీశారు. పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్ని మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి అన్నారు. పట్టణంలోని చైతన్య స్కూల్ సమీపంలో జరుగుతు న్న డ్రైనేజీ పనులను ఆయన ప రిశీలించారు. పట్టాణంలోని కాలనీలలో ఉన్న సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు.

కాలనీలలో ఉన్న ప్రధాన సమస్యలు డ్రైనేజీ సీసీ రోడ్లు వేసేందుకు త్వరలో రూపకల్పన చేశామన్నారు. కాలనీలలో అధికారులు సమస్యలు లేకుండా చూడాలని మునిసిపల్ సిబ్బందికి ఆయన సూచించారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో సమస్యలపై అధ్యయనానికి శ్రీకారం మొదలు పెట్టానని అన్నారు. వార్డు సభ్యులతో కలిసి ఒక్కో రోజు ఒక్కో వార్డులో సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగుతున్నారు.

రోడ్లు, కాలువల దుస్థితిపై స్థానికులు అందించిన విజ్ఞప్తులపై స్పందించిన ఆయన, దెబ్బతిన్న కల్వర్టులను వెంటనే పునరుద్ధరించాలని, సీసీ రోడ్ల పనులను త్వరితగతిన పట్టాలెక్కించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు మనోజ్ కుమార్ రెడ్డి చాంద్ బాషా శేషఫణి రవితేజ సుబ్బయ్య వార్డు ఇన్చార్జి రజిని కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలాసాహెబ్ థాకరే శత జయంతి.. నివాళులు అర్పించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 24: మహనీయుడు బాలాసాహెబ్ థాకరే శత జయంతి సందర్భం గా, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయనకు నివాళులు అర్పించారు. మహారాష్ట్ర సామా జిక, రాజకీయ రంగాల్ని ఎంత గానో తీర్చిదిద్దిన సమున్నత వ్యక్తి బాలాసాహెబ్ థాకరే అని ప్రధా నమంత్రి ఆయనను స్మరించు కున్నారు.

బాలాసాహెబ్ థాకరే కుశాగ్ర బుద్ధి, శక్తిమంతమైన వాగ్ధాటి, రాజీ పడని దృఢ విశ్వాసాలకు గాను పేరు తెచ్చుకున్నారు.. ప్రజ లతో ఆయనకు అద్వితీయ అను బంధం ఉందని ప్రధానమంత్రి అన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంస్కృతం, సాహిత్యం, పత్రికా రచన.. వీటిపై ఎంతో మక్కువను బాలాసాహెబ్ థాకరే పెంచుకు న్నారని ప్రధానమంత్రి అన్నారు. సమాజాన్ని ఎంత నిశితంగా బాలాసాహెబ్ పరిశీలించారో, అనేక అంశాలపై ఎంత నిర్భ యంగా ఆయన వ్యాఖ్యాని చేవారో వ్యంగ్య చిత్రకారునిగా ఆయన అనుసరించిన వృత్తి జీవితం మనకు తెలియజేసిందని ప్రధానమంత్రి స్మరించుకున్నారు.

మహారాష్ట్ర పురోగతి కోసం బాలాసాహెబ్ థాకరే కన్న కలల నుంచి తాను ఎంతో స్ఫూర్తిని పొందానని ప్రధానమంత్రి తెలిపారు. ఆ కలలను నెరవేర్చే దిశగా ఎల్లవేళలా కృషి చేస్తామని ఉద్ఘాటించారు.

"మహనీయుడు బాలా సాహెబ్ థాకరే శత జయంతి సందర్భంగా, మహారాష్ట్ర సామా జిక, రాజకీయ రంగాల్ని ఎంత గానో తీర్చిదిద్దిన సమున్నత వ్యక్తి కి మనం నివాళులు అర్పిస్తు న్నాం.

తన కుశాగ్ర బుద్ధి, శక్తిమం తమైన వాగ్ధాటి, రాజీపడని దృఢ విశ్వాసాలకు గాను పేరు తెచ్చు కున్న బాలాసాహెబ్ థాకరే ప్రజ లతో అద్వితీయ అనుబంధాన్ని పెంచుకున్నారు. రాజకీయాలకు తోడు సంస్కృతి, సాహిత్యం, పత్రికారచనల పట్ల కూడా థాకరే ఎంతో మక్కువను కనబరిచారు. సమాజాన్ని ఆయన ఎంత లోతు గా పరిశీలించారో, వివిధ అంశా లపై ఎంత నిర్భయంగా వ్యాఖ్యా నించేవారో కార్టూనిస్టుగా ఆయ న అనుసరించిన వృత్తిజీవన యాత్రే మనకు తెలియజెప్పింది.

# రిపబ్లిక్ డే రిహార్సల్స్ అదుర్స్..!

గుంటూరు, జనవరి 24:అ మరావతి రాజధాని పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఫుల్ డ్రెస్సు రిహార్సల్స్ శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావులు పరిశీలిం చా రు.. జంగారెడ్డి గూడెం ఏ ఎస్పీ, ఐ.పి.ఎస్ అధికారి ఆర్. సుస్మిత పరేడ్ కమాండర్ గా వ్యవహ రించారు.



భారత ఆర్మీ, ఆంధ్రప్రదేశ్ 2వ పోలీస్ బెటాలియన్, సి.ఆర్. పి.ఎఫ్, పోలీసు సాయుధ దళా లు, ఆంధ్రప్రదేశ్ 16వ పోలీస్ బెటాలియన్, బాలురు, బాలికల విభాగాల ఎన్.సి.సి క్యాడెట్స్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థల విద్యార్థులు, రెడ్ క్రాస్ యువ దళం కంటింజెంట్స్ డ్రెస్ రిహార్సల్స్ ప్రదర్శించారు. స్పెషల్ పోలీస్ బ్రాస్ బాండ్, స్పెషల్ పోలీస్ భారత ఆర్మీ మ్యూజిక్ బాండ్ లు అలరించాయి.

ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖలు తమ అభివృద్ధిని తెలియ జేసే ఆకర్షణీయ శకటాలు ప్రద ర్శించారు. కార్యక్రమంలో ఐ.జి రాజకుమారి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ ఆశు తోష్ శ్రీవాస్తవ, సమాచార పౌర సంబంధాల శాఖ సంచాల కులు కె.ఎస్.విశ్వనాథన్, గుంటూ రు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, అదనపు కమి షనర్ చల్లా ఓబులే సు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో మన నగరాలది కీలక పాత్ర... పట్టణ మౌలిక సదుపాయాల్లో గత 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వ భారీ పెట్టుబడులు: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 24:కేర ళలోని తిరువనంతపురంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మరికొన్నింటిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సభనుద్దేశించి ప్రసంగిస్తూ.. కేరళ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు ఈ రోజు నవోత్తే జం లభించిందని శ్రీ మోదీ వ్యా ఖ్యానించారు. కేరళలో రైలు అను సంధానం మరింత బలోపే తమై ందనీ, తిరువనంతపురాన్ని అం కుర సంస్థల ప్రధాన నిలయంగా నిలిపేలా చర్యలు చేపట్టామని తెలి పారు. పేదల సంక్షేమం లక్ష్యంగా చేపట్టిన దేశవ్యాప్త ముఖ్య కార్య క్రమమైన 'పీఎం స్వనిధి క్రెడిట్ కార్డు'ను కూడా కేరళ వేదికగా ప్రారంభించినట్టు ప్రధానమంత్రి చెప్పారు. దేశవ్యాప్తంగా వీధి వ్యాపారులకు, తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకునేవారికి, ఫుట్‌పాత్‌లపై పనిచేసుకునేవారికి ఇది ఎంతగానో ప్రయోజనం చే కూరుస్తుందని శ్రీ మోదీ పేర్కొ న్నారు. ఈ అభివృద్ధి, ఉపాధి కల్పన కార్యక్రమాల సందర్భంగా కేరళతోపాటు దేశవ్యాప్తంగా ప్రజ లకు అభినందనలు తెలిపారు.

వికసిత భారత సాధన దిశగా నేడు దేశమంతా ఐక్యంగా ఉ ందని చెబుతూ.. ఈ లక్ష్య సాధన లో నగరాలు కీలక పాత్ర పోషిస్తా యని శ్రీ మోదీ స్పష్టం చేశారు. గత 11 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం పట్టణ మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీగా పెట్టుబ డులు పెట్టిందని వివరించారు. నగరాల్లో నివసిస్తున్న పేద కు టుంబాల కోసం కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా కృషి చేసిందని ప్రధా నమంత్రి చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస యోజన కింద దేశవ్యాప్తం గా పేదలకు 4 కోట్లకు పైగా ఇళ్ల ను నిర్మించి ఇచ్చామనీ, అందులో భాగంగా పట్టణ పేదల కోసం కోటికి పైగా పక్కా ఇళ్లను నిర్మిం చామనీ తెలిపారు. ఒక్క కేరళలోనే దాదాపు 1.25 లక్షల పట్టణ పేద కుటుంబాలకు గృహాలు లభించా యన్నారు.

పేద కుటుంబాలకు విద్యుత్ ఖర్చులను తగ్గించడానికి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజ నను ప్రారంభించినట్టు ప్రధాన మంత్రి తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కింద పేద ప్రజలు రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య చికిత్సను పొందుతున్నారనీ, మహిళల ఆరోగ్య భద్రత కోసం మాతృ వందన యోజన వంటి పథకాలను ప్రవేశపెట్టామనీ వివరించారు. కేంద్ర ప్రభుత్వం రూ. 12 లక్షల వరకు ఆదాయ ంపై పన్ను మినహాయింపు ఇచ్చిం దని, దీని వల్ల కేరళలోని మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగులకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరిందని శ్రీ మోదీ చెప్పారు.

కోట్లాది ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించడం కోసం గత 11 ఏళ్లలో ఎంత గానో కృషి చేశామని శ్రీ మోదీ చెప్పారు. ఇప్పుడు పేదలు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలు, మహిళలు, మత్స్యకారులు సులభంగా బ్యాం కు రుణాలు పొందగ లుగుతు న్నారని ప్రధానమంత్రి చెప్పారు. వారి వద్ద పూచీకత్తు లేని పక్షం లో.. కేంద్ర ప్రభుత్వమే గ్యారెం టీగా వ్యవహరిస్తోం దన్నారు.

గతంలో కొన్ని వందల రూపాయలు అప్పుగా తీసుకోవ డానికి కూడా అధిక వడ్డీ రేట్లతో ఇబ్బందులు పడిన వీధి వ్యాపా రుల పరిస్థితిని పీఎం స్వనిధి పథకం పూర్తిగా మార్చేసిందని ప్రధానమంత్రి అన్నారు. దేశవ్యా ప్తంగా లక్షలాది మంది వీధి వ్యాపారులు మొదటిసారి బ్యాం కుల నుంచి రుణాలను పొందా రని శ్రీ మోదీ చెప్పారు. ఇది వారికి ఎంతగానో చేయూ తనివ్వడంతోపాటు జీవనోపాధిని మెరుగుపరచుకునేలా అనేక అవకాశాలను అందిస్తుందన్నారు.

వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు అందించడం ద్వారా భారత ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసిందని ప్రధాన మంత్రి శ్రీ మోదీ వ్యాఖ్యా నించారు. కేరళలో 10,000 మంది, తిరువనంతపురంలో 600 మందికి పైగా లబ్ధిదా రులకు ఇప్పుడే పీఎం స్వనిధి క్రెడిట్ కార్డులు పంపిణీ చేసినట్టు తెలిపారు. గతంలో ధనవం తులకే క్రెడిట్ కార్డులు అందుబా టులో ఉండేవనీ, కానీ ఇప్పుడు వీధి వ్యాపారుల వద్ద కూడా స్వనిధి క్రెడిట్ కార్డులు ఉన్నాయనీ ప్రధానమంత్రి పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం రవాణా, సైన్స్, ఆవిష్కరణలు, ఆరోగ్య రంగాల్లో భారీగా పెట్టుబడులు పెడుతోందని శ్రీ మోదీ చెప్పారు. కేరళలో సీఎస్ఐఆర్ ఆవిష్కరణల కేంద్రం ప్రారంభోత్సవాన్నీ, వైద్య కళాశాలలో రేడియో సర్జరీ కేంద్రం ప్రారంభాన్ని ఆయన ప్రస్తావించారు. సైన్స్, ఆవిష్కర ణలు, ఆరోగ్య సంరక్షణల్లో ప్రధాన కేంద్రంగా కేరళను నిలిపేలా ఇవి సహాయపడతాయని ఆయన అన్నారు.

అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రారంభంతో కేరళ రైలు రవాణా బలోపేతమైందనీ, ఇది ప్రయాణ సౌలభ్యాన్ని పెంచి పర్యాటక రంగానికి ప్రయోజనం చేకూరు స్తుందనీ ప్రధానమంత్రి చెప్పారు. గురువాయూర్ – త్రిస్సూర్ మధ్య నడిచే కొత్త ప్యాసింజర్ రైలు యాత్రికులకు ప్రయాణాలను సులభతరం చేస్తుందన్నారు. ఈ ప్రాజెక్టులన్నీ కేరళ అభివృద్ధిని వేగవంతం చేస్తాయని శ్రీ మోదీ అన్నారు. 'అభివృద్ధి చెందిన భారత్' సాకారం కావాలంటే 'అభివృద్ధి చెందిన కేరళ' అత్యా వశ్యకమనీ, కేంద్ర ప్రభుత్వం కేరళ ప్రజలకు అండగా నిలుస్తుం దనీ భరోసానిస్తూ ప్రధానమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు. మరోసారి ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలిపారు.

కేరళ గవర్నరు శ్రీ రాజేంద్ర అర్లేకర్, ముఖ్యమంత్రి శ్రీ పిన రయి విజయన్, కేంద్ర మంత్రు లు శ్రీ వి. సోమన్న, శ్రీ జార్జ్ కురియన్, తిరువనంతపురం మేయర్ శ్రీ వి.వి. రాజేశ్, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైల్వే అనుసంధానం, పట్టణ జీవనోపాధి, సైన్స్ – ఆవిష్క రణలు, పౌర కేంద్రిత సేవలు, అధునాతన ఆరోగ్య సంరక్షణ వంటి కీలక రంగాలకు చెందిన ఈ ప్రాజెక్టులు.. సమ్మిళిత వృద్ధి, సాంకేతిక పురోగతి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడంలో ప్రధానమంత్రి అం కితభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

రైలు అనుసంధానానికి ఊత మిచ్చేలా.. నాలుగు కొత్త రైలు సేవలను ప్రధానమంత్రి ప్రారంభి ంచారు. వాటిలో మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, ఒక ప్యాసి ంజర్ రైలు ఉన్నాయి. వీటిలో నాగర్‌కోయిల్–మంగళూరు, తిరువనంతపురం–తాంబరం, తిరువనంతపురం–చర్లపల్లి అమృ త్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లతోపాటు.. త్రిస్సూర్ – గురువాయూర్ మధ్య కొత్త ప్యాసింజర్ రైలు ఉన్నాయి. ఈ రైలు సేవలను ప్రవేశపెట్టడం వల్ల కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య దూరప్రాంత, ప్రాంతీయ రవాణా సదుపాయాలు గణనీయంగా పెరుగుతాయి. ప్రయాణికులకు సకాలంలో, మరింత తక్కువ వ్యయంతో సురక్షిత ప్రయాణ సదుపాయం లభిస్తుంది. మెరుగైన రవాణా సదుపాయాల వల్ల ఈ ప్రాంతంలో పర్యాటకం, వాణిజ్య ం, విద్య, ఉపాధి, సాంస్కృతిక అనుసంధానాలకు బలమైన ప్రోత్సాహం కలుగుతుంది.

పట్టణ జీవనోపాధిని బలోపే తం చేసే చర్యల్లో భాగంగా.. పీఎం స్వనిధి క్రెడిట్ కార్డును ప్రధానమంత్రి ప్రారంభించారు. వీధి వ్యాపారుల ఆర్థిక సమ్మిళిత త్వంలో పురోగతిని ఇది సూచిస్తుం ది. యూపీఐతో అనుసంధా నించిన, వడ్డీ లేని పునరావృత్త రుణ సదుపాయం తక్షణ నగదును అందించడంతోపాటు డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహాన్నిస్తుంది. ప్రామాణిక క్రెడిట్ రికార్డులను నిర్మించుకునేలా లబ్ధిదారులకు దోహదపడుతుంది. కేరళకు చెందిన వీధి వ్యాపారులు సహా లక్ష మంది లబ్ధిదారులకు పీఎం స్వనిధి రుణాలను ప్రధానమంత్రి పంపిణీ చేశారు. 2020లో ప్రారంభమైనప్పటి నుంచి.. మెజారిటీ లబ్ధిదారులకు మొదటి సారిగా అధికారిక బ్యాంకింగ్ రుణాలను పొందే అవకాశం పీఎం స్వనిధి పథకం కల్పించింది. పట్టణ ప్రాంతాల్లోని అసంఘటిత రంగ కార్మికుల పేదరిక నిర్మూలనలో, వారి జీవనోపాధి భద్రతలో ఈ పథకం కీలక పాత్ర పోషించింది.

సైన్స్ ఆవిష్కరణలకు సంబంధించి.. తిరువనంతపురంలో సీఎస్ఐఆర్ – ఎన్ఐఐఎస్టీ ఆవిష్కరణ, సాంకేతిక, వ్యవస్థాపక కేంద్రానికి ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. ఇది లైఫ్ సైన్సెస్, బయో ఎకానమీ వంటి అంశాలపై దృష్టి సారించడంతోపాటు.. ఆయుర్వే దం వంటి సాంప్రదాయక వైజ్ఞా నిక వ్యవస్థలను ఆధునిక బయో టెక్నాలజీతో అనుసంధానిస్తుంది. అలాగే పర్యావరణ హిత ప్యాకేజి ంగ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి రంగాలపై పరిశోధనలు చేయడమే కాకుండా.. అంకుర సంస్థల ఏర్పాటు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. పరిశోధనలను మార్కెట్ సన్నద్ధ పరిష్కార మార్గాలుగా, వ్యవస్థ లుగా మలిచే వేదికగా ఇది ఉ పయోగపడుతుంది.

ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాల బలోపేతం ఈ పర్యటనలో మరో కీలక అంశం. తిరువనంతపురంలోని శ్రీ చిత్ర తిరునల్ వైద్య విజ్ఞాన, సాంకేతికతా సంస్థలో అత్యాధునిక రేడియో సర్జరీ కేంద్రానికి ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కేంద్రం సంక్లిష్టమైన మెదడు సంబంధిత వ్యాధులకు అత్యంత కచ్చితమైన, తక్కువ కోతతో కూడిన చికిత్సను అంది స్తుంది. తద్వారా ఆ ప్రాంతంలో అత్యంత ఆధునిక ఆరోగ్య సం రక్షణ సామర్థ్యాలు మెరుగుప డతాయి.

తిరువనంతపురంలో కొత్త పూజపుర ప్రధాన తపాలా కార్యా లయాన్ని కూడా ప్రధాన మంత్రి ప్రారంభించారు. సాంకే తికతతో కూడిన ఈ ఆధునిక కేంద్రం.. పోస్టల్, బ్యాంకింగ్, బీమా, డిజిట ల్ సమగ్ర సేవలను అందుబా టులోకి తెస్తుంది. తద్వారా ప్రజా కేంద్రిత సేవల పంపిణీ మరింత బలోపేతమవుతుంది.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన ..



ఏలూరు జనవరి 24: పరిశుభ్రత ముందుగా మన ఇంటి నుండే ప్రారంభం కావా లని, అప్పుడే గ్రామం, జిల్లా, రాష్ట్రం, దేశం సంపూర్ణ పారిశుద్ధ్యం గా రూపొందుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్ర మంలో భాగంగా శనివారం స్థానిక సత్రంపాడులోని 22వ డివిజన్ లో ఇంటింటికీ వెళ్లి పరి సరాల పరిశుభ్రత, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు తెలియ జేసారు.

జీరో గ్యాప్ శానిటేషన్ కార్య క్రమం గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. వారి ప్రాంతంలో పారిశు ద్ధ్య పరిస్థితులు ఎలా ఉన్నాయి, నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది ప్రతీ రోజు శుభ్రం చేస్తున్నారా, లేదా, ప్రతీ రోజూ ఇంటింటికి వచ్చి తడి, పొడి చెత్తలనుసే కరి స్తున్నారా లేదా అని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు.

ఇంటి పరిసరాలలో ఎటువం టి పారిశుద్ధ్య సమస్య ఉన్నా జీరో గ్యాప్ శానిటేషన్ పత్రాలలో సూచించిన ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయని, పర్యావర ణానికి కీడు చేసే ప్లాస్టిక్ విని యోగాన్ని ప్రతీ ఒక్కరూ నియంత్రి ంచాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.


సాధన సాహితీ స్రవంతి
మరియు
నందనవనం సాహితీ సమితి
సంయుక్త ఆధ్వర్యంలో



ప్రముఖ ఆర్థికవేత్త & సాహితీవేత్త
డా. కర్నాటి లింగయ్య గారి
సాహిత్య స్వర్ణోత్సవ సందర్భంగా వారి
నా జీవన యాత్ర (ఓ క్రియాశీలి ఆత్మకథ)
గ్రంథావిష్కరణ

ముఖ్య అతిథి, గ్రంథావిష్కర్త : డా. కె.వి. రమణాచారి గారు, ఐఏఎస్(రి) తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారులు
అధ్యక్షులు : శ్రీ బైసా దేవదాసు గారు 'నేటి నిజం' పత్రిక సంపాదకులు
సభా ప్రారంభం : డా. ఏనుగు నరసింహారెడ్డి గారు తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు
విశిష్ట అతిథులు : ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి గారు పూర్వ తెలుగుశాఖాధిపతి, ఉస్మానియా విశ్వవిద్యాలయం
ఆచార్య మసన చెన్నప్ప గారు పూర్వ తెలుగుశాఖాధిపతి, ఉస్మానియా విశ్వవిద్యాలయం
ఆత్మీయ అతిథి : డా. టి. గౌరీశంకర్ గారు విశ్రాంత రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం
గ్రంథ సమీక్ష : డా. రాధశ్రీ గారు విశ్రాంత ఏజీఎం, సిండికేట్ బ్యాంక్

తేది: 25-01-2026 ఆదివారం ఉదయం 10 గంటలకు
వేదిక : డా. కె.వి. రమణాచారి, ఐఏఎస్(రి) వారి క్యాంప్ ఆఫీస్, నఫీస్ రెసిడెన్సీ, శాంతినగర్ మెయిన్ రోడ్, మహావీర్ హాస్పిటల్ ఎదురు వీధి, మాసబ్ ట్యాంక్, హైదరాబాదు

సాహితీ మిత్రులకు ఇదే మా సాదర ఆహ్వానం

కర్నాటి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి, నందనవనం సాహితీ సమితి
సాధన నరసింహాచార్య అధ్యక్షులు, సాధన సాహితీ స్రవంతి

# గల్ఫుడ్ 2026లో 161 మంది ప్రదర్శనకారులతో విభిన్న వ్యవసాయ, ఆహార ఉత్పత్తులను ప్రదర్శించనున్న భారత్

న్యూఢిల్లీ, జనవరి 24:కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని వ్యవసాయ, శుద్ధి చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ (ఏపీఈడీఏ) గల్ఫుడ్ 220 26లో అత్యంత శక్తిమం తమైన, విస్తృతమైన భాగస్వా మ్యాన్ని ప్రదర్శిస్తోంది. ఇది ప్రపంచ వ్యవసాయ, ఆహార వాణిజ్యంలో భారత్ ఎదుగుతున్న తీరును చాటిచెబుతోంది. గల్ఫుడ్ 2026 లో భారత్ భాగస్వామ్య దేశంగా వ్యవహరిస్తోంది. నమ్మకమైన ఆహార వనరు దేశంగా, ప్రపంచ ఆహార భద్రతలో పటిష్టమైన సరఫరా నిర్వహణలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని ఈ హోదా స్పష్టం చేస్తుంది.

గత ఎడిషన్లతో పోలిస్తే ఈ సారి భారత్ తన ఉనికిని గణనీయంగా పెంచుకుంది. వ్యవసాయ, ఆహార ఎగుమతుల విస్తరణ, భారతీయ ఉత్పత్తులకు పెరుగుతున్న అంతర్జాతీయ డిమాండ్, ఎగుమతిదారులు, అంకుర సంస్థలు, ఉత్సాహభరిత భాగస్వామ్యం కారణంగా భారత పెవిలియన్ పరిమాణం గత ఏడాది కంటే రెట్టింపు అయ్యింది.

ప్రదర్శనలో మొతం 1,434 చదరపు మీటర్ల విస్తీర్ణంలో భారత్ తన ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది. వివిధ విభాగాలకు చెందిన 161 ప్రదర్శనకారులు ఇందులో పాల్గొంటున్నారు.

శుద్ధి చేసిన ఆహార పదార్థాలు, తాజా, ఫ్రోజెన్ ఉత్పత్తులు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, పానీయాలు, విలువ జోడించిన ఆహార ఉత్పత్తులు, వ్యవసాయ ఎగుమతి అంకుర సంస్థలు వంటి ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. భారత పెవిలియన్ ఎగుమతిదారులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, సహకార సంఘాలు, అంకుర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, జాతీయ సంస్థలను ఒకే వేదికపై తీసుకువచ్చింది. ఇది భారత వ్యవసాయ, ఆహార రంగ సమగ్ర రూపాన్ని, ఎగుమతులకు మన దేశం ఎంత సిద్ధంగా ఉందో ప్రపంచానికి తెలియజేస్తోంది.

ఈ భాగస్వామ్యం ఆయా ప్రాంతాల ప్రత్యేక వ్యవసాయ ఉత్పత్తులు, భౌగోళిక గుర్తింపు పొందిన వస్తువులు, సేంద్రీయ ఉత్పత్తులు, విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులను ప్రముఖంగా ప్రదర్శిస్తోంది. ఇది అంతర్జాతీయ వ్యవసాయ వాణిజ్యంలో దేశం విస్తరిస్తున్న తీరును చాటి చెబుతోంది.

గల్ఫుడ్ 2026లో దేశ భాగస్వామ్యం మరింత బలపడుతోంది. ఇందుకు కీల జాతీయ సంస్థలు, ప్రభుత్వ విభాగాల భాగస్వామ్యం ప్రధాన కారణం. వీటిలో నాఫెడ్, జాతీయ సహకార ఎగుమతుల సంస్థ, జాతీయ ఉద్యానవన బోర్డు, ఉత్తరాఖండ్ ఉద్యానవన బోర్డు, భారత మసాలా దినుసుల బోర్డు, భారత టీ బోర్డు, జాతీయ పసుపు బోర్డు, భారత బియ్యం ఎగుమతిదారుల సంస్థ, దేశవ్యాప్త బియ్యం ఎగుమతిదారుల సంఘం, ఐఓపీఈపీసీ, ఛత్తీస్‌గఢ్ బియ్యం ఎగుమతిదారుల సంఘం, కామ్‌ఫెడ్-బీహార్ రాష్ట్ర పాల సహకార సమాఖ్య లిమిటెడ్, పంజాబ్ రాష్ట్ర సహకార సరఫరా, మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్, డైరెక్టరేట్ ఆఫ్ హార్టికల్చర్-బీహార్ ప్రభుత్వం, సిక్కిం సేంద్రీయ వ్యవసాయ అభివృద్ధి సంస్థ, ది సెంట్రల్ అరెకానట్ అండ్ కోకో మార్కెటింగ్ అండ్ ప్రాసెసింగ్ కోఆపరేటివ్ లిమిటెడ్ తదితర సంస్థలు ఉన్నాయి.

దేశ భాగస్వామ్యంలో ప్రధాన ఆకర్షణగా భారతి పెవిలియన్ నిలుస్తోంది. ఇది ఎగుమతులకు సిద్ధంగా ఉన్న వ్యవసాయ-ఆహార, వ్యవసాయ-సాంకేతిక అంకుర సంస్థలను ప్రోత్సహించడానికి ఏపీఈడీఏ చేపట్టిన ఓ ప్రధాన కార్యక్రమం. దుబాయ్ ప్రపంచ వాణిజ్య కేంద్రంలోని స్టార్టప్ జోన్‌లో ఉన్న ఈ భారతి పెవిలియన్ ద్వారా దేశవ్యాప్తంగా 100కు పైగా దరఖాస్తుల నుంచి జాతీయ స్థాయిలో ఎంపిక చేసిన ఎనిమిది అత్యుత్తమ భారతీయ అంకుర సంస్థలు పాల్గొంటున్నాయి. ఏపీఈడీఏ 'ఫామ్ టు ఫారిన్' దార్శనికతకు అనుగుణంగా ఈ అంకుర సంస్థలు వినూత్న ఉత్పత్తులు, సాంకేతిక పరిష్కారాలు, ఎగుమతి ఆధారిత సేవలను ప్రదర్శిస్తున్నాయి.

భారతీయ పెవిలియన్‌లో ప్రత్యేకంగా ఒక వంటల ప్రదర్శన ప్రాంతం కూడా ఉంది. ఇక్కడ ఒక ప్రముఖ చెఫ్ భారతీయ వంటకాలను ప్రత్యక్షంగా తయారు చేసి చూపిస్తారు. ఈ ప్రాంతం దేశపు గొప్ప పాక శాస్త్ర వారసత్వాన్ని, వైవిధ్యభరితమైన ప్రాంతీయ రుచులను, భారతీయ దినుసుల బహుముఖ వినియోగాన్ని చాటి చెబుతుంది. ఇది కొనుగోలుదారులను ఆకట్టుకోవడమే కాకుండా, భారతీయ ఆహార ఉత్పత్తులపై ప్రపంచవ్యాప్త గుర్తింపును పెంపొందించడానికి తోడ్పడుతుంది.

ఉత్పత్తుల ప్రదర్శనలో భాగంగా పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, చిరుధాన్యాల కోసం ఒక సమగ్ర విభాగం ఉంది. ఇది దేశంలోని విభిన్న రకాల ఉత్పత్తులను ప్రదర్శించడమే కాకుండా, ప్రధాన ఆహార ధాన్యాల ఉత్పత్తిలో, ఎగుమతుల్లో ప్రపంచ అగ్రగామిగా దేశ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తోంది. ప్రపంచ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నాణ్యత, స్థిరత్వం, ట్రేసిబిలిటీ, అంతర్జాతీయ ప్రమాణాల పాటింపుపై ఈ ప్రదర్శనలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి.

గల్ఫుడ్ 2026 రెండు ప్రధాన వేదికల్లో జరుగుతోంది, ఈ రెండు చోట్లా భారత్ తన శక్తిమంతమైన ఉనికిని చాటుతోంది. దుబాయ్ ఎక్స్‌పో సిటీలో వరల్డ్ ఫుడ్ హాల్, పప్పుధాన్యాలు, తృణధాన్యాల హాల్, గల్ఫుడ్ గ్రీన్ ఉన్నాయి. ఇవి ప్రధానంగా సుస్థిరత, ఆవిష్కరణలు, భవిష్యత్తు ఆహార వ్యవస్థలపై దృష్టి సారిస్తాయి. దుబాయ్ ప్రపంచ వాణిజ్య కేంద్రంలో పానీయాల విభాగం, స్టార్టప్ హాల్ ఉన్నాయి. ఇందులో భాగంగా భారతి పావిలియన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

గల్ఫుడ్ 2026లో భారత్ భాగస్వామ్యం.. భారత్- యూఏఈ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ద్వారా లభిస్తున్న అవకాశాలకు అనుగుణంగా సాగుతోంది. ఈ ఒప్పందం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా, గల్ఫ్ ప్రాంతంలో భారతీయ వ్యవసాయ, ఆహార ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలను మరింత మెరుగుపరిచింది.

ప్రదర్శనలో పాల్గొనడమే కాకుండా గల్ఫుడ్ 2026లో భాగస్వామ్య దేశం హోదాలో భాగంగా దుబాయ్‌లోని ప్రముఖ ప్రాంతాల్లో ఏపీఈడీఏ విస్తృతమైన ప్రత్యేక బ్రాండింగ్, ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. వీటిలో భాగంగా మెట్రో స్టేషన్లు, బస్సులపై ప్రకటనలు, గ్యాస్ స్టేషన్లు,ప్యానెల్ బ్రాండింగ్, ఇతర బహిరంగ ప్రచార పద్ధతులు ఉన్నాయి. ఈ భారీ ప్రచార కార్యక్రమాలు అంతర్జాతీయ స్థాయిలో దేశ ఉనికిని, బ్రాండ్ గుర్తింపును గణనీయంగా పెంచుతున్నాయి.

సమగ్ర, విస్తృత భాగస్వామ్యం ద్వారా ఏపీఈడీఏ పలు లక్ష్యాలను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వీటిలో కొనుగోలదారు-అమ్మకందారుల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం, ప్రపంచవ్యాప్తంగా భారతీయ బ్రాండ్లను ప్రోత్సహించడం, అంకుర సంస్థలు, ఎగుమతిదారులకు మద్దతునివ్వడం, భారతదేశపు వ్యవసాయ-ఆహార వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పడం వంటివి ఉన్నాయి. అంతర్జాతీయ వ్యవసాయ-ఆహార విలువ వ్యవస్థలో దేశాన్ని నమ్మకమైన, ఆవిష్కరణలతో కూడిన,స్థిరమైన భాగస్వామిగా నిలబెట్టడం ఈ ప్రయత్నాల ప్రధాన ఉద్దేశ్యం.

# ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు ఘన సన్మానం

బెల్లంపల్లి, జనవరి 24: బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేయించి, పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు శనివారం పట్టణంలోని 31వ వార్డులో ఘన సన్మానం జరిగింది. యూఐడీఎఫ్, డీఎం ఎఫ్ టీ నిధుల ద్వారా మంజూరైన అభివృద్ధి పనుల శంకుస్థాపన సందర్భంగా 31వ వార్డు కాంగ్రెస్ మహిళ లీడర్ లెంకల శ్వేత ? లెంకల శ్రీనివాస్ (కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షుడు) దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

హనుమాన్ బస్తీ బాబు క్యాంపు ప్రాంతాల్లో రూ. 45 లక్షలతో చేపట్టనున్న రోడ్డు, డ్రైనేజీ పనుల పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, టీపీసీసీ సభ్యుడు చిలుముల శంకర్, సీనియర్ నాయకులు నాథరి స్వామి, మత్తమారి సూరి బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుకాల రంజిత్ కుమార్, యువ నాయకులు లెంకల శ్రవణ్ కుమార్ (సన్నీ యాదవ్), ఎల్లండి శ్యామ్, మంద కుమార్, మల్లికార్జున్, వార్డు మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తులను అరెస్ట్



మచిలీపట్నం, జనవరి 24: ఆత్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకున్న గంజాయికి సంబంధించి ఈరోజు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ జిల్లా పోలీస్ పెరేడ్ మైదానం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు పూర్వాపరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ వివి నాయుడు, అడిషనల్ ఎస్పి ఏ ఆర్ బి.సత్యనారాయణ, గన్నవరం డిఎస్పి సిహెచ్ శ్రీనివాసరావు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ శ్రీ విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్ ఆదేశాల మేరకు గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వంటి వానవాళు జిల్లాలో కనబడకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నారు. కృష్ణా జిల్లా పోలీసులు అందులో భాగంగా ఎక్కడికక్కడ వాహన తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నారు.

హనుమాన్ జంక్షన్ రమేష్, ఆత్కూరు ఎస్ఐకి రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు 23-01-2026 తేదిన సుమారు రాత్రి 09.00 గంటలకు చిన్నవుటపల్లి, మధుఖాన్ కటింగ్ దగ్గరలో వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా ఇద్దరు వ్యక్తులు ఒఖ39ఙఖ 4715 ఇతిఇష్ట్రవతీ వ్యాన్ ను చిన్నవుటపల్లి, మధుఖాన్ కటింగ్ సమీపానికి వచ్చుసరికి పోలీస్ వారిని చూసి వ్యాన్ ను మధుఖాన్ ఇండస్ట్రీస్ రోడ్ వైపుకి త్రిప్పుకుని పారిపోతూ ఉండడాన్నివాహన తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ, సిబ్బంది గమనించారు.

ఎస్ఐ తన సిబ్బంది సహాయంతో ఇద్దరినీ పిన్నమనేని హాస్పిటల్ వెనుక వైపు, ఆదిత్య వెంచర్స్, గంగనమ్మ గుడి దగ్గరలో పట్టుకొని తనిఖీ చేసి వారివద్ద నుండి సుమారు 171.2 ఐఙఖ గంజాయిని, రెండు సెల్ ఫోన్ లు, ఇతిఇష్ట్రవతీ వ్యాన్ ను స్వాధీనం చేసుకున్నారు. గాజువాక విశాఖపట్నానికి చెందిన హనుమంతు దుర్గా ప్రసాద్, కోలార్ నగరం జిల్లా కర్ణాటకకు చెందిన సమ్యద్ ముబారక్‌లను పట్టుకున్నారు.

సదరు వాహనంలో తరలిస్తున్న గంజాయిని అనకాపల్లి నుండి ఒక వ్యక్తి వాహనంతో సహా, వీరిద్దరకి ఇచ్చి కర్ణాటక రాష్ట్రంలో ఒక వ్యక్తి కి ఇవ్వండి, మీరు ఎక్కడ సరుకు అందజేయాలో తను ఫోన్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉంటాడని చెప్పగా, ఆ విధంగా ముద్దాయిలు గంజాయి ఉన్న వాహనాన్ని తీసుకొని వస్తుండగా ఆత్కూరు పోలీసులుఆ ఇద్దరు ముద్దాయిలను గంజాయితో సహా అరెస్టు చేశారు.

గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వంటివి యువత జీవితాలను నిర్వీర్యం చేయడమే కాక వారికి అందవలసిన బంగారు భవిష్యత్తును అందకుండా చేస్తుంది. కావున ఎవరికైన గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు వంటి వాటికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీస్ వారికి, ఈగల్ టీంకు సమాచారం అందిస్తే అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఇప్పుడు అదుపులోనికి తీసుకున్న ముద్దాయిలను విచారించి గంజాయి కి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి జిల్లాలో గంజాయి రవాణా, విక్రయలు వంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే గంజాయి రవాణాకు సంబంధించి ఫార్వర్డ్, బ్యాక్ వార్డ్ లింక్ లను కూడా పూర్తిగా వెరిఫై చేయడం జరుగుతుందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజా ప్రభుత్వం..

**-ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

మంచిర్యాల, జనవరి 24: కాంగ్రెస్ పార్టీ అంటే తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు అన్నారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో బి ఆర్ ఎస్.మాజీ కౌన్సిలర్ శ్రీపతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో టూ టౌన్ ప్రాంతానికి చెందిన యువకులతో ఈ రోజు పట్టణనీ లోని పద్మ నాయక కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంచిర్యాల ఎమ్ ఎల్ ఏ. కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం శ్రీపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం



తెలంగాణ ప్రజల అభిమానం చురగొన్నదని ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది అన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ల సేవలు గొప్పవి..

కామారెడ్డి, జనవరి 24: ఆర్టీసీ డ్రైవర్లు ప్రయాణికులకు అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని నిజామాబాద్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జ్యోత్స్న అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా కామారెడ్డి ఆర్టీసీ డిపోలో ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురు డ్రైవర్లను సత్కరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడంలో ఆర్టీసీ డ్రైవర్లు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు లేకుండా గత 25 నుండి 30 సంవత్సరాలుగా ఎదుగు నిర్వహిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లను ఆమె అభినందించారు. కార్యక్రమంలో కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ ,పలువురు అధికారులు ఉన్నారు.

# ఆడపిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నర్సింహులపేట, జనవరి 24: ఆడపిల్లల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని నర్సింహులపేట తహసిల్దార్ రమేష్ బాబు అన్నారు. ఈ రోజు మండలంలోని పడమటిగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు ఎర్ర పూర్ణ చందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పాతూరి వెంకట్ రెడ్డి సోదరి సుగుణ దేవి స్మారకర్థం వారి కుమారుడు డాక్టర్ రాంప్రతాప్ రెడ్డి రూ.25 వేల ఆర్థిక సహాయంతో విద్యార్థులందరికీ ఉచితంగా టీషర్టు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా తహశీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ.. ప్రజల్లో చైతన్యం వస్తేనే ఆడపిల్లల హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. పురుషులతో సమానంగా విస్తృత అవకాశాలు మహిళలకు ఉన్నాయని, ఆడపిల్లల చదువుతోనే ఆ ఇల్లు, ఆ గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పాఠశాల అభివృద్ధి అనేది గ్రామాభివృద్ధికి మైలురాయి వంటిదని టీ షర్టు బహుకరించిన దాతలు డాక్టర్ రాంప్రతాప్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఉషా, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు రమేష్ రెడ్డి, వెంకన్న, శ్రీశైలం, లింగన్నసునీల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగాన్ని ప్రతిఒక్కరు గౌరవించాలి

ఊట్కూర్, జనవరి 24: భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని పలువురు దళిత, అంబేద్కర్ సంఘం నాయకులు వార్డు సభ్యులు నరేష్ కుమార్, కొక్కు మల్లేష్, రూపా లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ కొండన్ గోపాల్ అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ వెదుకు చెందిన కవిత రాణి రాజప్ప దంపతుల కుమారుడు సాయి చేతన్ జన్మదినం పురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో కార్యాలయాల్లో రాజ్యాంగం పుస్తకాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలనే సంకల్పంతో రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని లక్ష్యంతో భారత రాజ్యాంగం పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.విద్యార్థులు విద్యార్థి దశ నుండి భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండడంతో ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. జెండా ఆవిష్కరణ వేడుకల్లో పాఠశాలల విద్యార్థులు అంబేద్కర్ వేషధారణలో రాజ్యాంగం పుస్తకం ఉండాలని పంపిణీ చేస్తున్నామని అన్నారు. బడుగు బలహీన వర్గాలు దళిత మైనార్టీల కోసం రాజ్యాంగంలో అంబేద్కర్ రచించిన ఫలాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భారత రాజ్యాంగం పుస్తకం పంపిణీ చేయడంతో పలువురు కవితా రాణి రాజప్ప దంపతులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు ఆర్. హన్మంతు, నాయకులు చందు, తరుణ్, శంకర్, మోహన్, అనిల్, వివేక్, కౌశిక్ పాల్గొన్నారు.

# నాగోబా జాతరకు పోటెత్తిన భక్తులు

ఆదిలాబాద్, జనవరి 24:ఆదివాసీ గిరిజనుల ఆరాధ్యదైవం కేస్లాపూర్ నాగోబా జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పరిసరాలు కిక్కిరిసాయి . భక్తులు గంటల తరబడి బారులు తీరి నాగోబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేస్రం వంశీయుల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విరాళాలు సేకరణకు ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధికి భక్తుల నుంచి విరాళాలు సేకరిస్తున్నట్లు వారు వెల్లడించారు.

జాతరలోని తినుబండారాల దుకాణాల్లో ప్రజలు వివిధ రకాల స్వీట్ ను కొనుగోలు చేశారు. రంగుల రాట్నాల వద్ద యువతీ యువకులు సందడి చేశారు. ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఉంచారు.

# మండల సమాఖ్య సంఘ భవనానికి భూ విరాళం



ఆదిలాబాద్, జనవరి 24: మంచిర్యాల జిల్లా తాండూరు మండలం చంద్రపల్లిలో మహిళా సమాఖ్య గ్రామ సంఘం భవనానికి భూమిని విరాళంగా అందజేయడం అభినందనీయమని ఏపీఎం శ్యామల అన్నారు. తాండూర్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

చంద్రోదయ గ్రామ సంఘం అధ్యక్షురాలు పెండ్యాల చంద్రకళ గ్రామ సంఘం బిల్డింగ్ కోసం వారి సొంత స్థలాన్ని దానంగా ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య ఈసీ సభ్యులు చంద్రకళను శాలువాతో సన్మానించారు. మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడి అందరికీ ఆదర్శంగా నిలవాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి మహిళకు తెలిపే విధంగా చూడాలని సభ్యులను కోరారు

# ప్రతిష్ఠాత్మక ఫ్రాంజ్ ఎడెల్‌మన్ అవార్డు తుది పోటీదారుగా నిలిచిన 'ఆహార- ప్రజా పంపిణీ శాఖ (డీఎఫ్‌పీడీ)'

న్యూఢిల్లీ, జనవరి 24:ప్రతిష్ఠాత్మకమైన 2026 ఫ్రాంజ్ ఎడెల్‌మన్ అవార్డుకు అంతిమ పోటీదారుగా(ఫైనలిస్టులు) ఎంపికైన ఆరు సంస్థల్లో భారత 'ఆహార - ప్రజా పంపిణీ శాఖ (డీఎఫ్‌పీడీ)' ఒకటిగా నిలిచింది. రాష్ట్రాల వారీగా రవాణాను మెరుగుపరచటం ద్వారా భారత ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసే ఆపరేషన్స్ రీసెర్చ్ (ఓఆర్) ఆధారిత నిర్ణయాత్మక కార్యక్రమమైన 'అన్న చక్ర' విషయంలో ఈ గౌరవం దక్కింది. భారత్‌లోని ఐక్యరాజ్యసమితి డబ్ల్యూఎఫ్‌పీ(వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్), ఐఐటీ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) - ఢిల్లీ భాగస్వామ్యంతో తయారు చేసిన ఈ కార్యక్రమం.. చూవీ, ఎన్‌విడియా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఎక్కోషూ వంటి ఇతర అంతర్జాతీయ దిగ్గజ సంస్థల సరసన డీఎఫ్‌పీడీ నిలిచేలా చేసింది.

అధునాతన అనలిటిక్స్‌ను ఉపయోగించి చేసే అత్యంత ప్రభావవంతమైన, విలువైన కార్యక్రమాలను 'ఫ్రాంజ్ ఎడెల్‌మన్ అవార్డు' గుర్తిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఆపరేషన్స్ రీసెర్చ్ రంగంలో దీనిని నోబెల్ బహుమతిగా పరిగణిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా తుది పోటీదారుల్లో ఒకటిగా నిలవడం ద్వారా 'అన్న చక్ర'.. ప్రభుత్వ సంస్కరణలు, ప్రజా వ్యవస్థలు, భారీ స్థాయి సరకు తరలింపును మెరుగుపరచటంలో అంతర్జాతీయ స్థాయిలో ఒక విశ్లేషణాత్మక ఆవిష్కరణ నమూనాగా నిలిచింది.

అన్న చక్రను డిసెంబర్ 2025లో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార - ప్రజా పంపిణీ, నూతన - పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి ప్రారంభించారు. ప్రభుత్వం, ఐక్యరాజ్య సమితి, విద్యా సంస్థల బలమైన భాగస్వామ్యంతో దీనిని తయారు చేశారు. ఇది భారతదేశమంతటా ఆహార ధాన్యాల రవాణాను బలోపేతం చేయడానికి అధునాతన మెరుగుదల పద్ధతులను ఉపయోగిస్తుంది.

ఫ్రాంజ్ ఎడెల్‌మన్ అవార్డు అంతిమ రౌండ్‌కు 'అన్న చక్ర' ఎంపికవటం.. భారీ స్థాయిలో అమలు చేయగల, డేటా-ఆధారిత నమూనాగా దీనికి ఉన్న ప్రపంచవ్యాప్త ప్రాముఖ్యతను తెలియజేస్తోంది. ఈ నెల ప్రారంభంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) అహ్మదాబాద్‌లో 'సీడీఎస్ఏ ఓఆర్ఎస్ఐ ఎక్సలెన్స్ ఇన్ మేనేజ్‌మెంట్ సైన్స్ అండ్ అనలిటిక్స్ ప్రాక్టీస్ అవార్డు- 2026'ను కూడా అన్న చక్ర ప్రాజెక్ట్ అందుకుంది. ఈ కార్యక్రమానికి ఉన్న జాతీయ, అంతర్జాతీయ ప్రభావాన్ని ఇది మరింత బలపరుస్తోంది.

"ఈ వేదికలపై గుర్తింపు పొందడం మాకు దక్కిన గౌరవం" అని డీఎఫ్‌పీడీ కార్యదర్శి శ్రీ సంజీవ్ చోప్రా అన్నారు. "ప్రజా వ్యవస్థలను బలోపేతం చేసే విషయంలో శాస్త్రీయ పద్ధతులను అన్వయించటానికి ఉన్న శక్తికి 'అన్న చక్ర' నమూనా ఒక నిదర్శనం. ఈ కీలక ఘట్టాన్ని చేరుకోవడంలో డబ్ల్యు ఎఫ్‌పీ ఇండియా, ఐఐటీ ఢిల్లీతో మా భాగస్వామ్యం కీలక పాత్ర పోషించింది" అని ఆయన అన్నారు.

2026 ఫ్రాంజ్ ఎడెల్‌మన్ అవార్డు విజేతను 2026 ఏప్రిల్ 12-14 మధ్య అమెరికాలోని మేరీల్యాండ్‌లో జరిగే 'ఇన్‌ఫార్మ్స్ అనలిటిక్స్ ప్లస్ సదస్సు'లో ప్రకటిస్తారు.


కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ Regd.: 6284 శ్రీ త్యాగరాయ గానసభ (ప్రపంచ రికార్డులు పొందిన ఆడిటోరియం)

యువ విద్యార్థి నాయకుడు, తెలంగాణ అభిమాని

ఫణి భార్గవ్ యాదిలో...



ప్రతిభా పురస్కారం
దీప్తి వాజ్‌పేయి గారు డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్, టి.వి.9
శ్రీ ప్రవీణ్ కలవల గారు క్రైమ్ బ్యూరో ఛీఫ్, ఎ.బి.ఎన్. ఆంధ్ర జ్యోతి

ఆర్థిక సహకారం
కుమారి యం. రాజేశ్వరి బి.కాం. విద్యార్థిని
కుమారి పి. రక్షిత బి.కాం. విద్యార్థిని
సాయిబాబ సామాజిక కార్యకర్త

జీవిత సాఫల్య సత్కారం : శ్రీ అన్నె అచ్యుతరామయ్య గారు (100 సం॥) సీనియర్ నాయకులు (సి.పి.యం.)

ముఖ్యఅతిథి :
డా॥ కె.వి. రమణాచారి గారు IAS (Retd.) తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారులు

ఆత్మీయ అతిథి :
డా॥ ఏనుగు నరసింహారెడ్డి గారు సంచాలకులు భాషా సాంస్కృతిక శాఖ

సభాప్రారంభకులు :
శ్రీ కళా వి.యస్. జనార్ధన్ మూర్తి గారు అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ

సభాధ్యక్షులు :
డా॥ యం.కె. రాము గారు పూర్వ సంచాలకులు, జవహర్ బాలభవన్, రచయిత

గౌరవ అతిథి :
శ్రీ బైస దేవదాసు గారు సంపాదకులు, నేటినిజం దినపత్రిక

శ్రీమతి ప్రవల్లిక నృత్య గురువు, శిష్య బృందంచే నృత్య కార్యక్రమాలు
శ్రీమతి సుష్మా ఉదయ్‌మహంతి నృత్య గురువు, శిష్య బృందంచే నృత్య కార్యక్రమాలు
శ్రీ శ్యామ్ లలితగీతాల గానం

27-01-2026 సా॥ 5.00 గం॥లకు, వేదిక : కళాసుబ్బారావు కళావేదిక, శ్రీ త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి.

శ్రీమతి కళాశారద దీక్షితులు, ప్రధాన కార్యదర్శి త్యాగరాయ గానసభ
ఎ.సురేందర్, స్థాపక కార్యదర్శి 9550512032
శ్రీమతి ఎ. పుష్పలత అధ్యక్షులు

# గణతంత్ర దినోత్సవం 2026: కర్తవ్యపథ్‌లో ‘ఆపరేషన్ సింధూర్: సమైక్య విజయం’ పేరుతో త్రివిధ దళాల శకటం ప్రదర్శన

న్యూఢిల్లీ, జనవరి 24: న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్ లో 26 జనవరి 2025న జరిగే 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్ లో భారత సాయుధ దళాలు ‘ఆపరేషన్ సింధూర్: సమైక్య విజయం’ పేరుతో త్రివిధ దళాల ఉమ్మడి శకటాన్ని ప్రదర్శించనున్నాయి. ఈ శకటం పరిణతి చెందిన దేశ సైనిక సిద్ధాంతానికి శక్తిమంతమైన, అధికారిక ప్రతిరూపంగా నిలవటమే కాక, కచ్చితత్వం, సమగ్రత, స్వదేశీ ఆధిపత్యం దిశగా భారతదేశ పరివర్తనను తెలియజేస్తుంది. దీనిద్వారా నిర్ణయాత్మక, సమన్వయంతో కూడిన, స్వావలంబన సైనిక శక్తి ఆరంభాన్ని భారత్ స్పష్టం చేస్తుంది.

పెరుగుతున్న ఆత్మనిర్భర్ భారత్ శక్తికి, వికసిత్ భారత్ ఏ2047 దిశగా సాగుతున్న ప్రయాణానికి ప్రధానమంత్రి దార్శనికతతో సాగిన ‘ఆపరేషన్ సింధూర్’ నిదర్శనంగా నిలిచింది. స్వయంప్రతిపత్తి, సమన్వయం, తిరుగులేని రక్షణ సామర్థ్యమే లక్ష్యంగా భవిష్యత్ ఉంటుంది. త్రివిధ దళాల సమైక్య శక్తిని ఈ శకటం చైతన్యవంతంగా, క్రమ పద్ధతిలో కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది.

ప్రారంభ విభాగం సముద్రంలో భారత నౌకాదళం ఆధిపత్యాన్ని చూపిస్తుంది. ఇది సముద్రజలాలపై పట్టును నిరూపిస్తూ, శత్రువుల కార్యాచరణ స్వేచ్ఛను నిలువరించేలా ఉంటుంది. ఈ దృశ్యం భారత సైన్యానికున్న బలమైన సంకల్పాన్ని ప్రదర్శిస్తుంది. శత్రువుల ఆలోచనలను చిత్తు చేయటానికి ‘ఎం777 అల్ట్రా-లైట్ హోవిట్జర్లు’ కచ్చితమైన, సమర్థవంతమైన ఆయుధ శక్తిని ప్రదర్శిస్తాయి. వీటి వెనుక రక్షణ కవచంలా ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఉంటుంది. ఇది భారత సమగ్ర వైమానిక రక్షణ కవచానికి, శత్రువులు ఛేదించలేని వైమానిక స్థితికి చిహ్నంగా నిలుస్తుంది.

భారత జాతీయ భద్రతా సిద్ధాంతంలో చోటుచేసుకున్న సరికొత్త మార్పులు.. వేగంగా స్పందించటం, పరిస్థితికి తగినట్లుగా బలగాలను మోహరించటం, కచ్చితత్వం వంటి వాటిని ఈ శకటం మధ్య భాగంలోని దాడి నేపథ్య రూపం ప్రతిబింబిస్తుంది. ఒక హెచ్ఏఆర్ఏపీ లోయిటరింగ్ మ్యూనిషన్ శత్రువుల వైమానిక రక్షణ రాడార్‌ను చిత్తుచేయటం ద్వారా మానవరహిత యుద్ధతంత్రంలో భారతదేశ పట్టును ప్రదర్శిస్తుంది. దీన్ని అనుసరిస్తూ స్కాల్ప్ క్షిపణులతో సన్నద్ధమైన రాఫెల్ విమానం, ఉగ్రవాద స్థావరాలపై మెరుపుదాడి చేయడాన్ని సూచిస్తుంది. బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణిని ప్రయోగిస్తూ ఎస్‌యూ-30 ఎంకేఐ విమానం శత్రువుల కంచు కోటల్లాంటి విమాన షెల్టర్లను ధ్వంసం చేయడం, శత్రు భూభాగంలోకి వెళ్లి, అత్యంత వేగంగా, కచ్చితత్వంతో దాడి చేయగల భారతదేశ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది.

భారతదేశ ఏకీకృత గగనతల రక్షణ వ్యవస్థ విస్తృత పరిధిని ప్రదర్శిస్తూ ఈ ఆపరేషన్ అత్యున్నత స్థాయికి చేరుకోవడాన్నిసూచిస్తుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా అత్యంత సుదూర 350 కి.మీ లక్ష్యాన్ని ఛేదిస్తూ, ఎస్-400 వ్యవస్థ శత్రువుల వైమానిక ముందస్తు హెచ్చరిక వేదికను సమర్థవంతంగా నిర్వీర్యం చేయడాన్ని ప్రదర్శిస్తుంది. భారతదేశమే ముందుగా గుర్తించి, నిర్ణయించి, ముందుగానే నాశనం చేస్తుందనే స్పష్టమైన సందేశాన్ని ఇది ప్రపంచానికి తెలియజేస్తుంది.

ఆపరేషన్ సింధూర్ లోని ప్రతి దశ.. సమన్వయాన్ని, ఏకీకరణను స్పష్టం చేయటంతో పాటు వివిధ రంగాల నుంచి సేకరించిన సమాచార అనుసంధానం, కచ్చితత్వంతో లక్ష్యాలను ఎంచుకోవటం, తక్కువ ప్రాణ, ఆస్తి నష్టంతో లక్ష్యాలను ఛేదించటం వంటివి ఇందులో కీలకమైనవి. ఉగ్రవాదం, రక్తపాతం కలిసి సాగవనే దేశ దృఢ సంకల్పాన్ని.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారు, ఆశ్రయమిచ్చేవారు తక్షణమే, కచ్చితమైన, తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందనే అంశాన్ని ప్రదర్శిస్తారు.

బ్రాండ్ ఇండియా డిఫెన్స్ సత్తాను చాటుతూ, స్వదేశీ రక్షణ వ్యవస్థలు ప్రపంచంతో పోటీ పడటమే కాక, ముందంజలో ఉన్నాయని ఈ శకటం స్పష్టం చేస్తుంది. త్రివిధ దళాల పరస్పర సహకారం, పౌర-సైనిక వనరుల కలయిక, కచ్చితమైన కార్యాచరణ సమన్వయం దేశ విశ్వసనీయ శక్తికి వెన్నెముకగా నిలిచాయని ఇది తెలియజేస్తుంది. ఆపరేషన్ సింధూర్ కేవలం సైనిక స్పందన మాత్రమే కాదు.. త్రివిధ దళాల సమైక్య విజయమని, భారతదేశ కార్యాచరణ గుర్తింపు, విలక్షణమైన చిహ్నం అని చాటిచెప్పే వ్యూహాత్మక ప్రకటన ఇది.

# విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో హ్యూమనాయిడ్ రోబో ‘ఏఎస్‌సీ అర్జున్’ ఏర్పాటు చేసిన భారతీయ రైల్వే

న్యూఢిల్లీ, జనవరి 24:ప్రయాణికుల భద్రత, రక్షణ, సేవల పంపిణీని మెరుగుపరిచే దిశగా కీలక ముందడుగు వేస్తూ భారతీయ రైల్వే విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో “ఏఎస్‌సీ అర్జున్” అనే హ్యూమనాయిడ్ రోబోట్ సేవలను ప్రారంభించింది.

ఈ విస్తరణ భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లోనే మొదటిది. ప్రజల సౌలభ్యం, భద్రత కోసం కొత్త, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడంలో సంస్థ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. హ్యూమనాయిడ్ రోబో ఈ స్టేషన్ కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడానికి ఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి పనిచేస్తుంది. ముఖ్యంగా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమాండెంట్ (ఆర్‌పీఎఫ్) శ్రీ ఏ.కే. దూబే సమక్షంలో ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఆర్‌పీఎఫ్) శ్రీ అలోక్ బోహ్రా, డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ లలిత్ బోహ్రాలు ఈ రోబోను ఆవిష్కరించారు. భారత రైల్వేలు ఆవిష్కరణ-ఆధారిత పరిష్కారాలు, దేశీయ అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది.

విశాఖపట్నంలో పూర్తిస్థాయి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏఎస్‌సీ అర్జున్ రోబోను రూపొందించారు. ఈ ప్రాజెక్టును ఫలవంతం చేయడానికి సంబంధిత నిపుణుల బృందం అంకితభావంతో సంవత్సరానికి పైగా నిరంతరం పనిచేసింది. రోజువారీ కార్యకలాపాల్లో అధునాతన వ్యవస్థలను సమీకృతం చేయడంలో పెరుగుతున్న భారతీయ రైల్వేల సామర్థ్యాలను ఇది ప్రదర్శించింది.

ఈ హ్యూమనాయిడ్ రోబో ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్, ఏఐ-ఆధారిత క్రౌడ్ మానిటరింగ్ ద్వారా ఆర్‌పీఎఫ్ కంట్రోల్ రూమ్‌లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ చొరబాట్లను గుర్తించడంలో సహాయపడుతుంది. ఇది ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషల్లో ఆటోమేటెడ్ పబ్లిక్ ప్రకటనలను చేయగలదు. ప్రయాణికులకు మార్గనిర్దేశం చేయడంలో, భద్రత, రక్షణ సంబంధిత విషయాలపై అవగాహనను మెరుగుపరచడంలోనూ ఇది సహాయపడుతుంది.

ముందే నిర్వచించిన మార్గాల్లో సెమీ-అటానమస్ నావిగేషన్, అడ్డంకులను నివారించడం ద్వారా ఏఎస్‌సీ అర్జున్ 24 గంటలూ ప్లాట్‌ఫారమ్‌లపై నిఘా ఉంచుతుంది. తక్కువ మంది సిబ్బందితోనే సమర్థమైన నిఘాకు మద్దతునిస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో స్పందించడానికి వీలుగా ఈ రోబో అగ్ని, పొగ గుర్తింపు వ్యవస్థలనూ కలిగి ఉంది.

# అవగాహనతో క్యాన్సర్ ముప్పు తప్పించవచ్చు

**– డాక్టర్ శ్రీ వంశీ చేతన, ప్రముఖ ఆంకాలజిస్ట్**

హైదరాబాద్, జనవరి 24: ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండడం వల్ల ప్రాణాపాయం దుస్థితులను తప్పించి ఆరోగ్య సౌభాగ్యాలను కల్పించవచ్చని ప్రముఖ ఆంకాలజిస్టు డాక్టర్ శ్రీ వంశీ చేతన అన్నారు. ఈ రోజు స్థానిక ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో లియో క్లబ్ ఆఫ్ ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన “క్యాన్సర్ అవగాహన కార్యక్రమం”లో ప్రముఖ వక్తగా హాజరై మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి ప్రపంచ మానవాళిని కబలింపజూస్తున్న నిశ్శబ్ద విపత్తు అని అంటూ, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులకు క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. పొగాకు దురలవాటు, ఆల్కహాల్ సేవనం, ఫాస్ట్ ఫుడ్స్‌కు దూరంగా ఉంటూ శారీరక వ్యా యామం చేయడం, అధిక బరువ ును తగ్గించుకోవడం, ఏడాదికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మన శరీరంలో ఎలాంటి గడ్డలు ఏర్పడినా వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిదని సూచించారు. తొలి దశలో గుర్తించడం ద్వారా పూర్తి చికిత్స చేయవచ్చని భరోసా ఇచ్చారు. శరీరంలోని ఏ అవయవానికైనా క్యావన్సర్ వ్యాధి సోకవచ్చని, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 100 రకాలకు పైగా క్యాన్సర్ వ్యాధులు ఉన్నాయని, వీటిలో మహిళలకు రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ వస్తాయని, పురుషులకు నోటి క్యా న్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, ఊపిరి తిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సభాధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల విద్యార్థినులకు క్యాలన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండడానికి ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన కళాశాల లియో క్లబ్బు సభ్యులను అభినందించారు. కార్యక్రమ అనంతరం డాక్టర్ చేతనను లియో సభ్యులు సముచితంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లియో క్లబ్ అధ్యక్షురాలు సహశ్రీ,, లియో అసీఫా, లియో తపస్విభా, లియో శ్రీ విద్యలతో పాటు 150 మంది లియో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




# త్రికుటేశ్వరాలయ ఉత్సవ కమిటీ ఎన్నిక



నల్గొండ, జనవరి 24:పెన్ పహాడ్ మండల పరిధిలో నాగులపహాడ్ గ్రామంలో కాకతీయ రాజులు నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ త్రికుటేశ్వరాలయంలో ఫిబ్రవరి 15న జరగనున్న మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా సర్పంచ్ సంకరమద్ది నిరంజన్ రెడ్డి అధ్యక్షతన శనివారం ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఒగ్గు సతీష్, ఉపాధ్యక్షులుగా ఏదుల్ల రామ్ రెడ్డి, ఒగ్గు దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా కుక్కడపు నాగరాజు( గజిని), సహాయ కార్యదర్శిగా మామిడి సందీప్, గోలి శ్రీను, బూరుగు సోమయ్య, కోశాధికారి గా కందుకూరి నరేష్, కార్యవర్గ సభ్యులుగా మీసాల నాగరాజు, నంద్యాల వెంకటరెడ్డి, ఒగ్గు సైదులు, విజయ రావు, మచ్చ శంకర్, మీసాల బాబు, కొండ గణేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా ఒగ్గు సతీష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరి సహకారంతో మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో జరగనున్న ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ కృష్ణారెడ్డి, కొండ జానకి రాములు, సంకరమద్ది శ్రవణ్ రెడ్డి, ఏపూరి నగేష్, శంకరమద్ది సుధీర్ రెడ్డి, మీసాల సోమయ్య, సంకరమద్ది పుల్లారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ రాయి రమేష్, కుర్రి శ్రీను, పోగుల జానయ్య, బూర్గు అంజయ్య, జగ్గారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, వంశీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 2026 సంవత్సరానికి సంబంధించిన సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార విజేతలను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, జనవరి 24:సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కారానికి సంబంధించి 2026 సంవత్సరానికి గాను, ‘సంస్థాగత విభాగంలో ‘సిక్కిం రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ’ (ఎస్ఎస్‌డీఎంఏ), వ్యక్తిగత విభాగంలో ‘లెఫ్టినెంట్ కల్నల్ సీతా అశోక్ షెల్కే’ ఎంపికయ్యారు. విపత్తు నిర్వహణలో చేసిన అద్భుతమైన కృషి చేసినందుకు కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును అందిస్తోంది.

విపత్తు నిర్వహణ రంగంలో వ్యక్తులు, సంస్థలు భారత్‌లో చేసిన అమూల్యమైన కృషి, నిస్వార్థ సేవను గుర్తించటంతో పాటు గౌరవించేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. ‘సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కారం’ పేరుతో ఒక వార్షిక అవార్డును ఏర్పాటు చేసింది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి అయిన జనవరి 23న ప్రతి ఏటా ఈ అవార్డును ప్రకటిస్తున్నారు.

కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో దేశంలో విపత్తు నిర్వహణ పద్ధతులు, సంసిద్ధత, నివారణ, ప్రతిస్పందన యంత్రాంగాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. దీని ఫలితంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో మరణాల సంఖ్య భారీగా తగ్గింది.

2026 సంవత్సరానికి సంబంధించిన అవార్డుల కోసం 2025 మే 1 నుంచి నామినేషన్లను స్వీకరించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా 2026 అవార్డు లకు విస్తృత ప్రచారం కల్పించా రు. మొత్తంగా వివిధ సంస్థలు, వ్యక్తుల నుంచి మొత్తం 271 నామినేషన్లు అందాయి.

భారత సైన్యానికి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ సీతా అశోక్ షెల్కే.. 2024లో కేరళలోని వయనాడ్‌లో వరదలు సంభవించటం, కొండచరియలు విరిగిపడిన సమయంలో భారీ స్థాయిలో మానవతా సహాయం, విపత్తు సహాయక (హెచ్ఏడీఆర్) పనులకు నాయకత్వం వహించారు. వేగవంతమైన తరలింపు, సహాయక సామగ్రి పంపిణీ, అత్యవసర సేవల పునరుద్ధరణను నిర్ధరించేందుకు అధికారులు, స్థానిక నాయకులతో ఆమె సమన్వయం చేసుకున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో అనేక ప్రమాదకరమైన సహాయక మిషన్లకు నాయకత్వం వహించిన లెఫ్టినెంట్ కల్నల్ సీతా అశోక్ షెల్కే.. వందలాది మందిని రక్షించారు. మారుమూల గ్రామాలకు కీలకమైన అనుసంధానాన్ని పునరుద్ధరించిన చూరల్‌మలలోని 190 అడుగుల బెయిలీ వంతెనను వేగంగా నిర్మించడాన్ని ఆమె పర్యవేక్షించారు. రాత్రివేళ కేవలం నాలుగు గంటల్లోనే తాత్కాలిక పాదచారుల వంతెనను నిర్మించడంతో పాటు ‘కొమాట్సు పీసీ 210’ ఎక్స్‌కవేటర్‌ను బరువుకు సమతూకంగా (కౌంటర్ వేయిట్) ఉపయోగించడం వంటి వినూత్న ఇంజనీరింగ్ పరిష్కారాలను ఆమె ఉపయోగించారు.

బరువైన 150 టన్నుల పరికరాలను సమీకరించడం ద్వారా లెఫ్టినెంట్ కల్నల్ సీతా అశోక్ షెల్కే నేతృత్వంలో జరిగిన పనులు.. సమయానుకూలమైన ఉపశమనం, పునరుద్ధరణ పనుల ద్వారా వేలాది మందికి ప్రయోజనం చేకూర్చాయి. విపత్తు ప్రతిస్పందన, మానవతా కార్యకలాపాలలో 2,300 మందికి పైగా సిబ్బందికి ఆమె శిక్షణ ఇచ్చారు. ఇంజనీరింగ్ పద్ధతుల ద్వారా విపత్తు ముప్పు తగ్గింపును (డీఆర్ఆర్) ఆమె ఆచరణలోకి తీసుకువచ్చారు. సైనిక ఇంజనీరింగ్ నైపుణ్యాలను ఉపయోగించి విపత్తు ప్రభావిత మారుమూల ప్రాంతాలలో వంతెనలు, ప్రవేశ మార్గాలు, ఆశ్రయాల వేగవంతమైన నిర్మాణానికి ఆమె తోడ్పడ్డారు. ఇది సహాయక, పునరుద్ధరణ చర్యలకు ఎంతో మద్దతుగా నిలిచింది. ఆమె కృషి ఆచరణాత్మక నాయకత్వం, విపత్తు ముప్పు తగ్గింపు (డీఆర్ఆర్) కార్యకలాపాలలో పెరుగుతున్న మహిళల పాత్రను తెలియజేస్తోంది.

**సిక్కిం రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ (ఎస్ఎస్‌డీఎంఏ) – సంస్థాగత విభాగం**

సిక్కిం రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ (ఎస్ఎస్‌డీఎంఏ) 2005లో ఏర్పాటైంది. గ్రామ స్థాయిలో విపత్తు నిర్వహణ సహాయకులు(డీఎంఏ), బ్లాక్ స్థాయి ప్రధాన కార్యాలయాల్లో ‘విపత్తు నిర్వహణ పర్యవేక్షకులు’ (డీఎంఎస్), జిల్లా స్థాయి ప్రధాన కార్యాలయాల్లో ‘విపత్తు నిర్వహణ సమన్వయకర్తలు’ (డీఎంసీ).. ఇలా మూడు అంచెల్లో 1,185 మంది శిక్షణ పొందిన ‘ఆపద మిత్ర’లను విపత్తు నిర్వహణ అధికారులుగా నియమించడం ద్వారా సిక్కింలో విపత్తు సంసిద్ధత, ప్రతిస్పందనను ఎస్ఎస్‌డీఎంఏ గణనీయంగా బలోపేతం చేసింది. విపత్తు నిర్వహణ సహాయకులను అన్ని గ్రామ పంచాయతీల్లో నియమించింది. ఇది భాగస్వామ్య ప్రణాళిక, సామర్థ్య పెంపుదల కార్యక్రమా లు, పంచాయతీ స్థాయి కమిటీల ఏర్పాటుకు దారితీసింది. దీనివ ల్ల మొత్తం ఆరు జిల్లాలలో విప త్తులు, వాతావరణ ముప్పులను తట్టుకోగల సామర్థ్యం మెరుగుపడింది.

2016లో మాంతం కొండచరియలు విరిగిపడటం, 2023లో తీస్తా నది వరదల వంటి క్లిష్ట సమయాల్లో ఎస్ఎస్‌డీఎంఏ చేపట్టిన తక్షణ (రియల్-టైమ్) సమన్వయంతో... శిక్షణ పొందిన మొదటి స్థాయి సహాయకులు.. 2,563 మందిని రక్షించడంతో పాటు ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించగలిగారు. ముందస్తు హెచ్చరికలు, సంసిద్ధత, స్థానిక సామర్థ్య పెంపుదలపై గట్టిగా దృష్టి సారించి ‘ఆపద మిత్ర’ ద్వారా క్రియాశీలక, సమాజ-కేంద్రీకృత విపత్తు ముప్పు తగ్గింపు (డీఆర్ఆర్) విధానాన్ని ఎస్ఎస్‌డీఎంఏ ఏర్పాటుచేసింది. ఇతర రాష్ట్రాలకు ముఖ్యంగా హిమాలయ, ఈశాన్య రాష్ట్రాలకు అనువైన సమాజ-కేంద్రీకృత విపత్తు నిర్వహణ, అనుసరణీయమైన నమూనాను ఈ సంస్థ అభివృద్ధి చేసింది.

# కొత్తగూడెంలో ఎంపీ వద్దిరాజు పుట్టినరోజు వేడుకలు

ఖమ్మం, జనవరి 24 రాజ్యసభ సభ్యుడు, పార్లమెంట్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజును కొత్తగూడెంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు డీజే సౌండ్లతో టపాసులు కాల్చుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యాలయంలో ఘనంగా స్వాగతం పలికి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా మహాలక్ష్మి, వనమా రాఘవేంద్రరావు, కామ్రిల్ కనకేష్, మంతపురి రాజు గౌడ్, అన్వర్ భాషా, బత్తుల వీరయ్య,




బాదావత్ శాంతి, నవతన్, పాల్వంచ, కొత్తగూడెం యువ నాయకులు పాల్గొన్నారు.

# మునుగోడు జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

మునుగోడు, జనవరి 24 : ఇంటికి దీపం ఆడపిల్ల అని మునుగోడు గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు.. శనివారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులతో సమావేశం నిర్వహించి సమాజం పట్ల అవగాహన కల్పించారు. వివిధ రంగాల్లో అభివృద్ధి చెందిన మహిళల గురించి వివరించారు. భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను ఏ విధంగా ఎదుర్కోవాలో, పౌష్టికాహార లోపంతో ఎదుర్కొనే సమస్యలు, ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలో వెల్లడించారు. విద్యార్థినిలకు వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీపీఓ లావణ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్, మహిళా ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై తుంగతుర్తిలో ప్రజలకు అవగాహన

తుంగతుర్తి, జనవరి 24 : రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలో శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎస్ఐ క్రాంతికుమార్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం ద్వారా గ్రామ గ్రామాన రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నట్లు తెలిపారు.

# వైభవంగా భరతముని ఆరాధనోత్సవాలు ..ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు




మెదక్, జనవరి 24:సంగారెడ్డి జిల్లా రఘునాథంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో భారతీయ సాంస్కృతిక నాట్యశాస్త్ర పితామహుడు భరతముని ఆరాధనోత్సవాలుశనివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన స్వర మహతి కళా పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి, సిద్ధేశ్వరానందగిరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.

హైదరాబాద్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు, కళాకారులు భరతమునిని స్మరించుకుంటూ భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత కళలను భక్తి భావంతో ప్రదర్శించారు. చిన్నారులు చేసిన లయాత్మక నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అన్నమయ్య సంకీర్తనలు, వేంకటేశ్వర స్వామి కీర్తనలు, శాస్త్రీయ సంగీత స్వరాలతో ఆశ్రమ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో ప్రతిధ్వనించింది.

ఈ కార్యక్రమంలో ధనశ్రీ మఠాధిపతి వీరేశ్వర శివాచార్య , రాజయోగ ఆశ్రమ పీఠాధిపతి రాజయ్య స్వామి, జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, గ్రామ సర్పంచ్ రాజు, హాజరై కళాకారులను సన్మానించారు. ప్రముఖ సంగీత కళాకారులు ఆదిత్య కిరణ్, నర్సింగ్ రావు తదితరులు వేడుకలను పర్యవేక్షించారు.

# రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన : గుండగాని రాములు గౌడ్

నల్గొండ, జనవరి 24: తెలంగాణ రాష్ట్రంలో నడిచేది ప్రజా పాలన కాదని.. కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ పాలన కొనసాగుతుందని బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా నాయకుడు గుండగాని రాములు గౌడ్ అన్నారు. శనివారం తుంగుర్తి మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. నైనీ కోల్ మైన్ లో జరిగిన అవినీతి అక్రమాలను బీఆర్ఎస్ పార్టీ వెలుగులోకి తెవడంతో రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు విధానాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న కేటీఆర్, హరీష్ రావు మీద అక్రమ కేసులు పెట్టి విచారణల పేరుతో తిప్పుతిన్నట్లు దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మరల్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు బనాయించడం సరికాదని, రేవంత్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

# వందే "మాతరం"

## ప్రస్తావన :

భారతదేశంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని జనవరి 26న జరుపుకుంటున్నాం. బ్రిటీష్ పాలనతో పూర్తి తెగతెంపులు చేసుకుంటూ.. నాటి నుంచే భారత్ స్వతంత్ర గణతంత్ర దేశంగా ఆవిర్భవించింది. ప్రతి యేటా ఆ రోజున రిపబ్లిక్ డేగా యావత్ దేశం ఘనంగా జరుపుకుంటోంది. దేశ విజయ గాథలను స్మరించుకుంటూ.. నూతన ఉత్తేజంతో కొత్త లక్ష్యాల వైపు అడుగులు వేయించేందుకు దేశ పౌరులకు రిపబ్లిక్ డే పండుగ ప్రేరణగా నిలుస్తోంది. మన భారతదేశం సర్వ సత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రకటితమైన శుభ సందర్భం. 1950 జనవరి, 26 వ తేది గురు వారం ఉదయం గం.10.18 నిముషాల సమయం లో... ఎనిమిది నిమిషాల పాటు హర్షద్వానాల... అనంతరం 10 గంటల 26 నిమిషాలకు భారతదేశ తొలి అధ్యక్షుడుగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ప్రమాణ స్వీకారం చేసారు. ఆ నాటి నుండి ప్రతి ఏటా జనవరి, 26 వ తేదిన గణతంత్ర దినోత్సవాన్ని ( రిపబ్లిక్ డే ) ని దేశవ్యాప్తంగా ప్రభుత్వం, ప్రజలు ఘనంగా నిర్వహించుకుంటూన్నాం. గణతంత్ర దినోత్స వం జనవరి 26 తేది సందర్భంగా జాతీయ సెలవు దినంగా ప్రకటిస్తారు. దేశరాజధాని న్యూఢిల్లీలో గౌరవనీయులైన దేశ ప్రథమ పౌరుడు రాష్ట్రపతి జెండా ఎగరేసి ప్రసంగిస్తారు. విశాలమైన గ్రౌండ్ లో దేశంలోని రాష్ట్రాలన్ని, ఆయా ప్రభుత్వ శాఖలలో ప్రతిబించేందుకు వీలుగా వివిధ రాష్ట్రాల చిహ్నాలతో పెరేడ్ చేయడం, ప్రతి ఏడాది రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా దేశ విదేశాలలోని ప్రముఖులను ఆహ్వానించడం ఆనవా యితీ. మొదటి ముఖ్య అతిథి ఇండోనేసియా అధ్యక్షుడు సుకర్ణో జనవరి 26, 1950న భారత్ మొదటి గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు మొదటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ నాటి నుండి మొదలైన సంప్రదాయం తో

## 150 సంవత్సరాల వందేమాతరం' వివరణ:

2026 గణతంత్ర దినోత్సవ పరేడ్ కేంద్ర ఇతివృత్తం "150 సంవత్సరాల వందేమాతరం". 1923లో సృష్టించిన వందేమాతరం శ్లోకాలను వివరించే పెయింటింగ్‌లు కర్తవ్య మార్గం వెంట ప్రదర్శించనున్నారు. జాతీయ గీతం నుండి ప్రేరణ పొందిన సాంస్కృతిక, సంగీత ప్రదర్శనలు జనవరి 19- 26, 2026 మధ్య దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు :

ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం జనవరి, 26 న హాజరయ్యేముఖ్య అతిథులు, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్2026 గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. ఈ ఏడాది రిపబ్లిక్ డే వేడుకలు ప్రత్యేకంగా ఉండనున్నాయి. భారతదేశం ప్రగతి, ప్రజలు, అభివృద్ధిని చాటి చెప్పే పలు అంశాలు కీలకం కానున్నాయి. అవి

ఎన్నో, కవాతులుతో వేడు కలు ప్రత్యేకం కానున్నాయి. తొలి సారిగా భారత సైన్యం కవాతు సందర్భంగా బ్యాటిల్ అర్రే ఫార్మేషన్‌ను ప్రదర్శిస్తుంది. సైనిక ప్రదర్శనలో కవాతు బృందాలు, యాంత్రిక స్తంభాలు, ఆధునిక ఆయుధ వ్యవస్థలు, డ్రోన్‌లు, ట్యాంకులు

జనవరి, 2026లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలు లో చరిత్ర, దేశభక్తి, సంస్కృతి, ఆధునిక భారతదేశ పురోగతిని కలిపి ఒక ప్రత్యేకమైన, అర్థవంతమైన జాతీయ కార్యక్రమంగా నిలువనున్నాయి. రక్షణ మంత్రిత్వ శాఖ నిర్వహించే ఈ వేడుకలు జనవరి 26, 2026న న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరుగుతాయి. ఈ సంవత్సరం కార్యక్రమం భారతదేశ జాతీయ గీతం 'వందేమాతరం' 150 సంవత్సరాల వారసత్వాన్ని హైలైట్ చేస్తుంది. అదే సమయంలో దేశ సైనిక సామర్థ్యాలు, సాంస్కృతిక వైవిధ్యాన్ని కూడా ప్రదర్శిస్తుంది. రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, 2026 గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన విస్తృత ప్రణాళికలను వివరించారు. వందేమాతరంపై కేంద్రీకృతమై ఉన్న ప్రత్యేక ఇతివృత్తం నుండి పెద్ద ఎత్తున ప్రజల భాగస్వామ్యం, సాంస్కృతిక ప్రదర్శనల వరకు ఈ కార్యక్రమం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తిని ప్రతిబింబించేలా రూపొంది స్తున్నట్లు చెప్పారు. హాజరయ్యేముఖ్య అతిథులు,



యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ హాజరు యూరప్‌తో దౌత్య సంబంధాలను భారతదేశం పెరుగుతున్న భాగస్వామ్యాలు బలోపే తం చేస్తుంది. మరింతపెంపొందించుకునే అవకాశం కల్పిస్తుంది. ఇంతటి ప్రాధాన్యతను సంతరించుకున్న "రిపబ్లిక్ డే జనవరి, 26"గత చరిత్రలోకి వెళితే..

## చరిత్ర :

స్వాతంత్ర్యం సాధించడానికి పూర్వం భారతదేశం బ్రిటిష్ వలస పాలకుల బానిసత్వం లో మ్రగ్గుతున్న యావత్ దేశ ప్రజలలో ప్రభుత్వం పేరు వింటేనే, భయం, భయం బ్రతుకు భయం. ప్రజలలో అభద్రతా భావం వెంటాడుతూ బ్రతుకు నీడుస్తున్న సమయాన, ఆ భయాన్ని పోగొట్టటానికే ప్రముఖ జాతీయ నాయకులంతా ఐకమత్యంతో స్వాతంత్ర్యం కోసం పోరాటం భారత స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతి రాయ్, బాల గంగాధర తిలక్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ లాల్ బహదూర్ శాస్త్రి, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ. గాంధీజీ నాయకత్వంలో నడుం బిగించి నియంతృత్వపు నియమాలను అతిక్రమించి, సంఘటితంగా ఉద్యమించడంతో, ప్రజలందరూ మేము సైతం అంటూ ముందుకురికారు. అదిగో లక్షల కొలది ప్రజానీకం ... రక్తం ఉడుకెత్తించే ఉపన్యాసాలు... వందే మాతరం, ... వందే మాతరం అంటూ నినదించారు. వందల ఏండ్లుగా బానిసత్వంలో బాధలు పడుతున్న దేశ భక్తులు తమ సర్వస్వం ధారబోసి, స్వాతంత్ర్య సంగ్రామంలో దూకి, సత్యాగ్రహోద్యమాలలో లాటి దెబ్బలు తిని, కారాగారాల్లో మ్రగ్గి, వురి త్రాళ్లతో ఉయ్యాలలూగి, స్వతంత్ర జాతిగా మనల్ని రూపొందించారు. ఈ దేశం ప్రజలందరి సొత్తు. దీని మీద అధికారం అందరిదీ. ఈ నిజాన్నీ మనం ఆచరణ లో చూపడానికే ఇక్కడ ఏర్పాటు చేసుకున్నాం. అకుంఠిత దీక్షతో, మట్టి బొమ్మలాంటి మానవాళి లొంచి మహా మనీ షులను సృష్టించి, జాతికి వీర రసం మెక్కించి, అమితమైన చతురతతో, అనన్య సామాన్య సమయస్ఫూర్తితో కుటిల నియంతల విదేశీ పాలన నంతం చేసిన కర్మవీరు లు బాల గంగాధర తిలక్ మొదటిసారిగా "స్వరాజ్య" వాదాన్ని వినిపిం చిన జాతీయ వాది. "స్వరాజ్యం నా జన్మహ క్కు" అనే నినాదం భారతీయులందరికి స్ఫూర్తిదా యకమైంది. బిపిన్ చంద్ర పాల్, లాలా లజపతి రాయ్ వంటి వర్ధమా న ప్రజానాయకులు అతనును సమర్థించారు. ఈ ముగ్గురూ "లాల్, బాల్, పాల్"గా ప్రసిద్ధులు. స్వాతంత్ర్య సముపార్జనకై జరిగిన అనేక ఉద్యమాలనన్నిటినీ కలిపి "భారత స్వాతంత్రోద్యమం" (Indian Freedom Struggle) గా పరిగణిస్తారు. జాతీయోద్యమం చివరి దశలో జాతీయ కాంగ్రెస్ మహాత్మాగాంధీ నాయకత్వంలో అహింసాయుత మార్గాలలో ఉద్యమించింది. ప్రముఖ విద్యావేత్త రాంజీ సింగ్ 20వ శతాబ్దంలో అవతరించిన బోధిసత్వునిగా కీర్తించాడు. అయితే ఇతర నాయకులు సాయుధ పోరాటాలను అవలంబించారు. సుభాష్ చంద్ర బోస్, సాయుధ సంగ్రామం సరైందిగా భావిస్తే, స్వామి సహజానంద సరస్వతి సన్నకారు రైతులు, శ్రామికుల సంపూర్ణ ఆర్థిక స్వాతంత్ర్యానికై పిలుపునిచ్చాడు. రెండవ ప్రపంచయుద్ధ కాలానికి ఈ ఉద్యమాలు ఉధృతరూపం దాల్చాయి. నేతాజీ, ఆజాద్ హింద్ ఫౌజ్ పేరుతో భారత జాతీయసైన్యాన్ని స్థాపించి తూర్పు ఆసియా నుండి పోరాడగా భారత జాతీయ కాంగ్రెస్ క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చింది. ఇలాంటి అనేక పోరాటాల ఫలితంగా అవిభక్త భారతదేశంలోని దేశాలు స్వతంత్ర దేశాలయినాయి. 1947 ఆగస్టు 15న భారతదేశం స్వతంత్ర దేశంగా ఆవిర్భవించినప్పటికీ 1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అయితే అప్పటివరకూ బ్రిటీష్ వారి పాక్షిక పాలలోనే సాగింది. భారత రాజ్యాంగం భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవింపజేసింది. 1857 ప్రథమ స్వాతంత్ర్య పోరాటం 1857?-58 మధ్యకాలంలో ఉత్తర, మధ్య భారతదేశంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాట్లని 1857 సిపాయిల తిరుగుబాటుగా పరిగణిస్తారు. భారత చరిత్రకారులు ఈ తిరుగుబాట్లని 'ప్రథమ స్వతంత్ర సంగ్రామంగా భావిస్తారు. ఇలాంటి అనేక పోరాటాల ఫలితంగా అవిభక్త భారతదేశంలోని దేశాలు స్వతంత్ర దేశాలయినాయి. 1947 ఆగస్టు 15న భారతదేశం స్వతంత్ర దేశంగా ఆవిర్భవించినప్పటికీ 1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అయితే అప్పటివరకూ బ్రిటీష్ వారి పాక్షిక పాలలోనే సాగింది. భారత రాజ్యాంగం భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవింపజేసింది. పోరాటం సాగించిన రాణా ప్రతాప్, అజ్ఞానాంధకారంలో ఉన్న భారతీయులలో విజ్ఞాన కాంతుల్ని నింపి, విభజించి పాలించిన ఆంగ్లేయుల కుటిల నీతిని, దేశమంతా గాంధీమహాత్ముడి అడుగు జాడల్లో నడిచింది. ఆయన పిలుపు నిస్తే స్పందించింది. ఆదేశిస్తే శిరసావహించింది. నూలు వడికింది. ఖద్దరు కట్టింది. జైలు బాట పట్టింది. ప్రాణ త్యాగాలకు సిద్ధపడింది. అపూర్వ సత్యాగ్రహ సమరంలో, అహింసా విధానంతో అంతం చేసి, మన దేశానికి స్వాతంత్ర్యం సాధించు కున్నాం. భారత ప్రజలమైన మేము భారత దేశాన్ని సర్వ సత్తాక, స్వామ్య వాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలతో స్వాతంత్రాన్ని అంతస్తుల్లోనూ, అవకాశాల్లోను సమానత్వాన్ని చేకూర్చుటకు, అందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభాతృత్వాన్ని పెంపొందించడానికి, 1949 నవంబర్ 29 న మన రాజ్యాంగ పరిషత్తులో ఎంపిక చేసికొని శాసనంగా, మన రాజ్యాంగాన్ని ఏర్పాటుకు విదేశీ ప్రభుత్వాల నుండి తీసుకున్నట్లుగాను పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులు - అమెరికా, ఫెడరల్ సిస్టం-ఇంగ్లండు, ఎమర్జెన్సీ విధానం - జర్మనీ, ఆదేశ సూత్రాలు - ఐర్లండ్, రాజ్యాంగ సవరణ - దక్షిణాఫ్రికా ఎలెక్టడ్ ప్రెసిడెంట్ - ఐర్లండు మొదలైన వాటి నుండి మన దేశానికీ ఆ నాటి మన దేశ ప్రజలకు అనువైన ప్రమాణాలను ఆధారంగా చేసుకున్నట్లు చరిత్ర చెబుతోంది.

## తెలుగు రాష్ట్రాలో రిపబ్లిక్ డే వేడుక సంబరాలు :

తెలంగాణ దేశ వ్యాప్తంగా 76వ 2026 జనవరి, 26 న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణలో 26 రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమంలో సీఎం మంత్రులు, సీఎస్ డీజీపీ, ఉన్నతాధికారులు పాల్గొంటారు

తొలిసారిగా ఏపీరాజధానిఅమరావతిలో రిపబ్లిక్ డే వేడుకలు జరుపబోతోంది.

గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ప్రభుత్వం, ప్రజలు ఘనంగా నిర్వహిస్తూంటారు. జనవరి 26 తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ సెలవు దినంగా ప్రకటిస్తారు. దేశరాజధాని న్యూఢిల్లీలో జెండా ఎగరేసి ప్రసంగిస్తారు. విశాలమైన గ్రౌండ్ లో దేశంలోని రాష్ట్రాలను, ప్రభుత్వ శాఖలను ప్రతిబించేందుకు వీలుగా వివిధ రాష్ట్రాల చిహ్నాలతో పెరేడ్ చేయిస్తారు. భారత దేశంలోని అన్నీ రాష్ట్ర ల్లో నూ, కేంద్రపాలిత ప్రాంతాల్లోనూ, విదేశాల్లో ఉన్నప్పటికీ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరుపు కోవడంలో ప్రతి భారతీయుడి హృదయం ఆనందంతో ఉప్పొంగి స్పందిస్తుందనడంలో సందేహం లేదు. అందరికి జనవరి,

26 రిపబ్లిక్ డే శుభాకాంక్షలు.

జైహింద్, జై భారత్



-శారదా శృంగేరి
94902 61119

## వందేమాతర గీతం ఇదే

ఇది నేటి మన వందేమాతర గీతం
ఆనాటి స్వరాజ్య ప్రబోధ ఉత్తేజ గీతం .
ఈ గీత భావం ఎక్కడ
మన దేశ భవిత ఎక్కడ.
ఇది సస్యశ్యామల వనరుల దేశం
అయినా నిత్యం ఆకలి శోకపు దేశం.
సుజలాం సుఫలాం సుందర దేశం
ఇంకా కూడు గూడు లేని పేదల దేశం.
ఇది వాణి విద్యాదాయని వేద ప్రదేశం
అయినా విద్య వ్యాపారమై వర్ధిల్లే ప్రదేశం .
సుఖదానీ వరదానీ శుభప్రద సందేశం
అయినా ఉన్నవాడికి అన్ని ఊడిగాల సౌభాగ్యం
లేని వాడికి ఉచితాల ఎంగిలి మెతుకుల నిరుద్యోగం .
కోటి కోటి కనీస కలకల నినాద సంకేతం
దేశద్రోహుల అవినీతి బంధుప్రీతి సందోహం.
శక్తి యుక్తి బహు బల ఘన జన దేశం
రాజకీయ దళారుల దోపిడీదారుల భోజ్య దేశం.
కోటి కోటి కనీస కలకల నినాద సంకేతం
దేశద్రోహుల అవినీతి బంధుప్రీతి సందోహం .
అటు చూస్తే తిన్న దరగక పులి త్రేపుల ఆయాసం
ఇటు చూస్తే తిండి లేక ఆకలి ప్రేవులు ఆక్రోశనీ .
ప్రగతి ప్రధాన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే
అవినీతి పరులు నిత్యం సంపద బొక్కుడే.
ఎక్కడ ప్రజాస్వామ్యం ..ఎక్కడ రామరాజ్యం ,
ఇదే కదా ప్రతి మది.లో కలిగే
అనుమాన బీజం
ఎక్కడ ప్రజాస్వామ్యం
ఎక్కడ రామరాజ్యం
ఇదే కదా ప్రతి మదిలో కలిగే
అనుమాన బీజం
ఇది నిజమా కాదా!?
చెప్పండి అవునా కాదా!?



-రాఘవ మాస్టారు కేదారి
6362973252

## భరతమాత

'భూమాత' రక్తనాళాలు..
సజీవ నదీ ప్రవాహాలు
'ధరణి' ఊపిరితిత్తులు..
పచ్చని హరిత వనాలు !.
'భూమాత' హృదయ గదులు..
పుణ్య క్షేత్రాల గర్భగుడులు
'పృథ్వి' స్వచ్ఛంధ భ్రమణాలు..
సంస్కృతీ వారసత్వ నాట్యాలు !.
'ఆమని' తల్లి కేశాలు..
కశ్మీరీ కమనీయ అందాలు
'నేల తల్లి' శిరస్సుకు కిరీటాలు
హిమవత్ పర్వతాల శ్రేణులు !.
'పుడమి' పాదాభిషేకాలు..
కన్యాకుమారి సముద్ర అలలు
'ధరిత్రి' దివ్య సుస్వరాలు..
సమైక్య గీత సరిగమపదనిసలు !.
'వసుధ' అన్న ప్రసాదాలు..
'మట్టి తల్లి' మాణిక్య పంటలు
'మేదిని' ఆరోగ్యకర నవ్వులు..
శాంతి సౌభాగ్యాల హరివిల్లులు !.
'భూగ్రహ' మేధో సంపద..
చురుకైన మెదడు కణాలు
'విపుల' అపూర్వ హస్తాలు
ఇవ్వడమే తెలిసిన త్యాగాలు !.
'భూ తల్లి' ఏకైక కోరికలు..
జీవుల ఆకలి తీర్చే ఆరాటాలు
'భూమి'ని చులకన చేస్తే..
విష విపత్తుల కొరడాల దెబ్బలు !.
అమ్మ అమృత ఒడి..
భూమాత దాతృత్వ గుడి..
తల్లి చల్లని దీవెనల కోవెల..
పృథ్వి ప్రాణాలు నిలిపే దేవత



-మధుపాళీ
9949700037

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సత్కరించిన పట్టణ ముస్లిం కమిటీ, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు



రాజన్న సిరిసిల్ల, జనవరి 24: నేటినిజం (ప్రతినిధి): వేములవాడ పట్టణం లోని9 వార్డు ముస్లిం కమిటీ భవనంపై పై అంతస్తు భవన నిర్మాణానికి రూ.4 లక్షల ప్రోసిడింగ్ పత్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముస్లిం సోదరులకు అందజేశారు . అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముస్లిం కమిటీ నిర్మాణానికి 4 లక్షలు మంజూరు ప్రోసెడింగ్ కాపీని అందజేసిన పాటు అలాగే షాది ఖానా నిర్మాణా నికి గాను రూ80 లక్షలు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ను వేములవాడ పట్టణ మైనార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి షాహిద్ , కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రజాక్, సయ్యద్ సాబీర్‌తో పాటు ము స్లిం కమిటీ సభ్యులు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు, పూల మాల వేసి శాలువాతో సత్కరిం చి స్వీట్లు పంచి తమ ఆనందాన్ని వ్యక్తం చేసి ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ముస్లిం పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి షాహిద్ , కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, అబ్దుల్ రజాక్, మాజీ ఎంపిటిసి హైమద్ పాష, సయ్యద్ సాబీర్ మాటాడుతూ గతంలో ఇచ్చిన మాటను నిలబె ట్టుకుంట ఒక కోటి రూపాయలు నిధులు మంజూరు చేసిన ఎమ్మె ల్యే ఆది శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమ ంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాబీర్, ముస్లిం మాజీ కోఆప్షన్ మెంబర్ , సర్వర్ అలీ, సో హెల్, పట్టణానికి చెందిన వివిధ మస్జిద్ కమిటీ సదర్ లు నవాబ్ ఖాన్, షేకిఇమామ్, సర్వర్ పాషా , కరీం, రజాక్, తదితరులు ఉన్నారు.

## నాగాయపల్లి సర్పంచ్ అభ్యర్థి గోపు మధుకి చల్మెడ పరామర్శ

వేములవాడ, జనవరి 24:వేములవాడ రూరల్ మండలం నాగయపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన గోపు మధును బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఇటీవల నాగయ్య పల్లిలో ఒక గొడవలో గోపు మధు జైలుకు వెళ్లి వచ్చిన విషయం తెలుసుకున్న చల్మెడ స్వయంగా వారింటికి వెళ్లి పరిస్థితి గురించి ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు. వారి వెంట సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, రామతీర్థపు రాజు, మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు కటకం మల్లేశం, తంపుల సుమన్, మాజీ కౌన్సిలర్లు గోలి మహేష్, నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు తదితరులు ఉన్నారు.

## గాంధీనగర్ లో ముస్లిం కమిటీ భవన నిర్మాణానికి భూమిని కేటాయించాలంటూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు విజ్ఞప్తి



రాజన్న సిరిసిల్ల, జనవరి 24: నేటినిజం (ప్రతినిధి): . శనివారం వేములవాడ పట్టణంలోని 9వ వార్డు ముస్లిం కమ్యూనిటీ భవన పై అంతస్తు నిర్మాణానికి మంజూరైన రూ. 4 లక్షల ప్రొసీడింగ్ పత్రాలను ఆయన ముస్లిం సోదరులకు అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు..అనంతరం పట్టణంలోని వోచివాడ, గాంధీనగర్, శివనగర్ లో ముస్లిం సోదరుల సౌకర్యార్థం కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఐదు గుంటల భూమిని కేటాయించి, అవసరమైన నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విజ్ఞప్తి చేసిన వారిలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు వేములవాడ ముస్లిం కమిటీ ప్రధాన కార్యదర్శి షాహిద్, అబ్దుల్ రజాక్, సోహెల్,

## శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన



రాజన్న సిరిసిల్ల, జనవరి 24: నేటినిజం (ప్రతినిధి): వేములవాడలో గల శ్రీ చైతన్య స్కూల్ పిల్లలు శనివారం రోజున ట్రాఫిక్ అవగాహనపై చెక్కపల్లి ఎక్స్ రోడ్ వద్ద నాటకాన్ని ప్రదర్శించడం జరిగింది. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్క ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పిల్లలు చేసినటువంటి నాటకాన్ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ గరీమ అగర్వాల్, గీతే మహేష్ బాబాసాహెబ్, వేములవాడ ట్రాఫిక్, పోలీస్ డిపార్ట్మెంట్ వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లల్ని అభినందించారు . ఈ కార్యక్రమంలో ఏజీఎం ముద్రకోల రాజు, అకాడమీకు కోఆర్డినేటర్స్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి, డిన్ అంజయ్య , సి బ్యాచ్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆకునూరి సుధీర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారుల సామాజిక బాధ్యత

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



రాజన్న సిరిసిల్ల, జనవరి 24: నేటినిజం (ప్రతినిధి): ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారుల సామాజిక బాధ్యత అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆద్వర్యంలో వేములవాడ పట్టణంలో అరైవ్.. అలైవ్.. అలెర్ట్, రన్ ఫర్ రోడ్ సేఫ్టీ 2కే వాకథాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ పాటించడం పై విద్యార్థులు డ్యాన్స్ ప్రదర్శన ఆకట్టుకున్నది. డ్రంక్ అండ్ డ్రైవ్.. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడంతో జరిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శన ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసింది. 2కే వాకథాన్ ను ప్రభుత్వ విప్, చొప్పదండి ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ జెండా ప్రారంభించారు. వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తా నుంచి కోర్ట్ కాంప్లెక్స్ వద్ద ఉన్న మైదానం వరకు ముఖ్య అతిథులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రమాదాలు నివారణకు ఆలోచన వచ్చిన వెంటనే వివిధ చర్యలను ఆచరణలో పెట్టిందని వెల్లడించారు. రోడ్డు పైకే వచ్చే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, దీంతో మీకు.. అలాగే రోడ్డుపై ప్రయాణించే మిగితా వాహనదారులు, రోడ్డు వెంట వెళ్ళే వారి రక్షణకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com